నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
మంగళవారం | ఆగస్టు 13, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



నవతెలంగాణ-నిడమానూరు

కేరళ రాష్ట్రంలోని వయనాడు వరద బాధితుల సహాయార్థం సీపీఐ(ఎం) మండలం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. మండలంలోని దుకాణదారులు పౌరుల వద్ద నుండి విరాళాలు సేకరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై గోపాల్ రావు ఆధ్వర్యంలో విరాళాలను లెక్కించి రూ.13,600 పార్టీ జిల్లా కేంద్రానికి పంపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ , సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్ ,కుంచెం శేఖర్ ,తోటపల్లి బాల నారాయణ, మెరుగు రాములు, తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



రైలు కింద పడి వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకార...ం భాగ్యగోపసముద్రం తండాకు చెందిన రమావత్ పాండ్యా(65) సోమవారం రైల్వే స్టేషన్ సమీపంలో మేకలను మేతకు తోలుకెళ్లాడు. మేకలు రైల్వే ట్రాక్‌పైకి వెళ్లడంతో వాటిని పక్కకు తప్పించేందుకు పాండ్య ట్రాక్ పైకి వెళ్లాడు. పాండ్యాకు చెవుడు కారణంగా రైలు వస్తున్న శబ్దాన్ని వినకపోవడంతో రైలు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

వెలిమినేడు గుండె మీద..
ఇండస్ట్రియల్ పిడుగు

వెలిమినేడు గెండెమీద ప్రభుత్వం ఇండస్ట్రియల్ పిడుగు వేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేసింది. దానిని రైతులు వ్యతిరేకించడంతో కేవలం ప్రభుత్వ స్థలానికి సంబంధించి భూ సేకరణ చేశారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో సేకరించిన భూమితోపాటు మరో 500 ఎకరాలు పేదల అసైన్డ్‌భూమి సేకరించాలని భావిస్తోంది. దీంతో పేద రైతులు ఆందోళన చెందుతున్నారు.



- ఇప్పటికే ఉన్న14 ఫార్మాకంపెనీలు
- పార్క్ పెడితే ఊరంతా ఆగం
- పేదరైతుల భూములు సేకరించొద్దని డిమాండ్

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణలో ఇండస్ట్రియల్ పార్క్ లకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. అందులో భాగంగా సంగారెడ్డి, వికారాబాద్, నల్లగొండ జిల్లాలో భూమిని సేకరిస్తుంది. అయితే నల్లగొండ జిల్లాలో చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత బీఆర్ఎస్ హయాంలో 300 ఎకరాల భూ సేకరణను చేశారు. కానీ రైతులు దీనిని వ్యతిరేకించడంతో కేవలం ప్రభుత్వ స్థలానికి సంబంధించి భూసేకరణ చేశారు. కానీ వెలిమినేడు గ్రామ పరిస్థితి మాత్రం చాలా అధ్వానంగా ఉంది. ఎందుకంటే ప్రస్తుతం వెలిమినేడులో 14 కాలుష్యపు ఫార్మా కంపెనీలున్నాయి. ఇప్పటికే ఊరు ఆగమైపోతుంది. ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు కాలుష్యపు వాసనే వస్తుంటుంది. వెలిమినేడుతో పాటు పిట్టంపల్లి, బొంగోనిచెర్వు, పేరేపల్లి గ్రామాలకు కూడా ఈ కంపెనీల కంపు వస్తుంటుంది. గతంలో కూడా పర్మిషన్స్ గ్రీన్ ఫ్యాక్టరీలని చెప్పి ఆ తర్వాత కాలుష్యపు కంపెనీలు పెట్టారు. యూనిట్లను పెంచుకున్నారు. ప్రస్తుతం గ్రామంలో అనేక మంది వివిధ రోగాల బారిన పడుతున్నారు. దీని పై గ్రామస్థులు, యువకులు పెద్ద ఎత్తున పోరాటం చేసినా ఫలితం లేదు. మళ్లీ ఇప్పుడు పరిశ్రమల కోసం భూ సేకరణ చేస్తున్నారంటే గ్రామస్థులు హడలిపోతున్నారు.

గ్రామంలోని 354,355,358,359,362,368,382,384, 396,415,418,421 సర్వే నంబర్లలో భూమిని తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. గ్రామంలో గత ప్రభుత్వం ఉన్నప్పుడు సేకరించిన 300 ఎకరాలతో పాటు మరో 500 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ ఉంది. దాంతోపాటు మరో 300 ఎకరాల పట్టాభూములను తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అంటే ఒక్క వెలిమినేడు గ్రామంలోనే 1300 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్ ను ఏర్పాటు చేస్తారన్నమాట. దీంతో గ్రామస్థులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే ఉన్న కంపెనీలతో చస్తుంటే మళ్లీ కొత్తగా ఇండస్ట్రియల్ లను ఏర్పాటు చేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే తమ ఊరిలో కాకుండా వేరే ఊరిలో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ప్రస్తుతం ఇండస్ట్రియల్ పార్క్ పెడితే ఊరు ఊరంతా ఆగమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఉన్న పరిశ్రమలలో ప్రమాదాలు జరిగి అనేక మంది చనిపోయారు. భారీ పేలుడు జరిగితే ఊరు కూడా పోయే పరిస్థితి ఉంది. తమ ఊరు వల్లకాడు అవుతుందని గ్రామస్థులు కన్నీరు పెడుతున్నారు. అదే విధంగా భూసేకరణకు సంబంధించి పరిశీలిస్తే ప్రస్తుతం గ్రామంలో ఎకరా రూ.2 కోట్ల వరకు పోతుంది. కానీ ఇక్కడ మాత్రం పట్టాభూములకు ఒకరేటు, అసైన్డ్ భూములకు ఒకరేటు అని నిర్ణయించారు. అది కూడా ఊహకు అందని విధంగా, ఎకరా అమ్మితే కనీసం ప్లాట్ కూడా కొనలేని పరిస్థితిలో డబ్బులు వస్తాయని సమాచారం.

కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు అసైన్డ్ భూములను తిరిగి రైతులకే ఇస్తామని, ఇందిరమ్మ కాలంలో ఇచ్చిన భూములను తీసుకోమని చెప్పారు. కానీ ఆ వాగ్దానాన్ని మరిచి ప్రభుత్వం ఇప్పుడు అసైన్డ్ భూములు తీసుకోవడాన్ని బాధిత రైతులు ప్రశ్నిస్తున్నారు. మరొక సమయంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తప్పనిసరి పరిస్థితిలో భూములు తీసుకోవాల్సి వస్తే పట్టా భూములతో సమానంగా అసైన్డ్ రైతులకు కూడా నష్టపరిహారాన్ని అందజేస్తామన్నారు. కానీ ఇక్కడ ఏది కనిపించడం లేదు.

తమ ఊరిలో భూములను ఇచ్చే ప్రసక్తే లేదని, ప్రభుత్వం తమ ఊరిలో కాకుండా వేరే ఊరిలో పరిశ్రమల పార్క్ ను ఏర్పాటు చేసుకోవాలని రైతులు చెప్తున్నారు. వెలిమినేడులో పరిశ్రమల పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. గతంలోనే 418,421తో పాటు ఇతర సర్వే నంబర్లు పెద్ద ఎత్తున భూపోరాటం చేశారు. దాని కారణంగా భూసేకరణ ప్రక్రియను గత ప్రభుత్వం నిలిపేసింది. ఇప్పుడు పార్టీలకు అతీతంగా అందరం ఇండస్ట్రియల్ పార్క్ ను వ్యతిరేకిస్తున్నామని, త్వరలోనే గ్రామంలో పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభిస్తామని చెప్పారు.

గతంలో ఎన్నికల సమయాన ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రైతుల భూముల జోలికి రామని, అవసరమైతే వేరే ప్రాంతంలో పరిశ్రమలకు భూములిప్పిస్తామని హామీనిచ్చారు. ఇప్పటికే పలుసార్లు రైతులు ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు. భూములు పోవని, నాది పూచి అని ఆయన హామీనిచ్చారు. మరిప్పుడు ఎమ్మెల్యే ఏ విధంగా స్పందిస్తారో చూడాలని రైతులు అంటున్నారు.

పేద రైతుల భూములను తీసుకోవద్దు
- బొంతల చంద్రారెడ్డి, సీపీఐ(ఎం) సీనియర్ నేత, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

"ప్రభుత్వం పరిశ్రమల పేరిట పేద రైతుల భూములు తీసుకోవద్దు. ఇప్పటికే ఉన్న కంపెనీల వల్ల కాలుష్యంతో వెలిమినేడు గ్రామం ఆగమైతుంది. గతంలో మేం అనేక పోరాటాలు చేశాం. మా పై కేసులు పెట్టారు. అయినా సరే రైతుల పక్షాన మేం పోరాడుతాం. ఎట్టి పరిస్థితిలోనూ వెలిమినేడులో ఇండస్ట్రియల్ పార్క్ ను పెట్టనివ్వం. మేం దీనిని వ్యతిరేకిస్తున్నాం. రైతుల పక్షాన నిలబడుతాం."

గత ప్రభుత్వం చేసిన తప్పునే ఈ ప్రభుత్వం చేస్తుంది
ఆరూరి శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల రూరల్ కార్యదర్శి

ఇండస్ట్రియల్ పార్కు నెపంతో ఈ ప్రాంత రైతుల భూములను లాక్కోవాలని గత ప్రభుత్వం చేసిన తప్పులను ఈ ప్రభుత్వం కూడా చేస్తుంది కావున రైతుల భూములు రైతులకే ఉండాలనే నినాదంతో ఈ ప్రాంత రైతులను సమీకరించి ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు.

పట్టాభూములను సేకరించాలి
అరూరి శ్రీశైలం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు

ఇండస్ట్రియల్ పార్కు పేరుతో రైతులకు పట్టా ఉన్న భూములను ప్రభుత్వం సేకరించకుండా కేవలం ప్రభుత్వ భూముల్లోనే పరిశ్రమలకు అనుమతి ఉండాలి కానీ రైతుల భూములు, రైతులకు కేటాయించిన అసైన్డ్ భూములను తీసుకోవద్దని, రైతులకు వ్యతిరేకంగా ఏలాంటి నిర్ణయం తీసుకున్న రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

మా భూములను తీసుకోవద్దు
- పోలగోని సత్తయ్య - భూమి కోల్పోతున్న రైతు, వెలిమినేడు



ప్రభుత్వం మా భూములను తీసుకోవద్దు. ఇండస్ట్రియల్ పేరుతో మా జీవితాలతో ఆటలాడవద్దు. కోట్ల విలువ చేసే భూమిని లక్షల్లో తీసుకుంటామంటున్నారు. పైసలకు మేం ఆశపడడం లేదు. మాకు భూములు ఉండాలి. కాలుష్యపు కంపెనీలు మా ఊరిలో ఉండవద్దు. ఇండస్ట్రియల్ పార్క్ మా ఊరిలో వద్దు.

కాలువల్లో కంపచెట్లు, పిచ్చి మొక్కలు

- పంటలకు అందనీరు
- పూడిక తీత పనులు వెంటనే చేయాలి :జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మూడు సీజన్లలో పంటలకు సాగునీరు లేకపోవడంతో కాలువలు, కుంటలలో కంప చెట్లు, పిచ్చి మొక్కలు, వ్యర్థ పదార్థాలతో నిండిపోయాయని, వాటిని వెంటనే శుభ్రం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని గూడూరు తండా గ్రామ శివారులో ఉన్న కృష్ణాపురం మేజర్ కాల్వ లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది వర్షాలు లేని కారణంగా సాగునీరు లేక పంటలు సాగు కాలేదని తెలిపారు. రెండు సంవత్సరాల పాటు నీళ్ల రానీ కారణంగా కాలువలలో కంప చెట్లు పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని ముఖ్యంగా వ్యర్థ పదార్థాలు తో నిండి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సాగునీరు విడుదల చేసినప్పటికీ కాలువలలో వ్యర్థాలు ఉండటం వల్ల నీరు కిందికి వాడటం లేదని దాని ఫలితంగా పంట పొలాలకు నీరు అందడం లేదని చెప్పారు. కాలువలను శుభ్రం చేయాలని, ఇరువైపులా లైనింగ్ పనులు పూర్తి చేయాలని, రైతుల ఎన్నిమార్లు కోరుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. సాగునీరు వస్తుందని ఆశతో రైతులు పంటను సాగు చేసుకుంటున్నారని ఇప్పుడు ఎడమ కాలువకు నీటి విడుదల చేస్తున్నారన్నారు. కాలువలో వ్యర్థాలు ఉండడం వల్ల పంట పొలాలకు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే కాలువలను శుభ్రం చేసి కింది పంటలకు నీరందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సి ఈ నాగేశ్వరరావు, ఈఈ లక్ష్మణ్ నాయక్ సమస్యను వివరించారు. స్పందించిన వారు తక్షణమే కాలువల పూడిక తీస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, వ్యవసాయం కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిల్లుట్ల సైదులు బాలాజీ నాయక్, సాగర్ నాయక్, సత్యనారాయణ, శ్రీను, హనుమంతు నాయక్, మంగ, శ్యామ్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన అవసరం

- కలెక్టర్ నారాయణ రడ్డి
- ఇప్పటికీ 120 మందికి కౌన్సిలింగ్
- ఎస్పీ శరత్ చంద్ర పవర్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నేను గంజాయి వాడను అనే నినాదంతో ఈ నెల 14 నుండి వారం రోజులపాటు నల్గొండ జిల్లాలో సామాజిక మాధ్యమాలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చి దిద్దడంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ పరివర్తన్ కార్యక్రమం కింద సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని రకాల వార్తలను ప్రజలకు వేగంగా తీసుకువెళ్లేది మీడియా మాత్రమేనని, మాదక ద్రవ్యాల నియంత్రణలో మీడియా చాలా ముఖ్యమని అన్నారు. జిల్లాలోని కొన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో గాంజాయిని వాడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, గంజాయితోపాటు, మత్తు కలిగించే కొన్ని ట్యాబ్లెట్లను సైతం అక్రమంగా వాడుతున్నారని, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వారం రోజులుగా మాదక ద్రవ్యాల నిరోధంలో భాగంగా జిల్లాలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఇందులో భాగంగా మీడియాకు సైతం అవగాహన కల్పించేందుకు ఆవగాహనా సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ నుండి 14 నుండి యూట్యూబ్‌లు, వాట్స్‌అప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టాగ్రామ్ లలో 'నేను గంజాయివాడను' అనే నినాదంతో సామాజిక మాధ్యమాల ద్వారా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే దుష్పరిణాలపై గత వారం రోజులు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ వారం రోజుల్లో 120 మందికి కౌన్సిలింగ్ సైతం ఇచ్చినట్లు వెల్లడించారు. గంజాయి వినియోగించినా, అమ్మినా ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. గంజాయి నుండి బయటపడిన వారికి జిల్లా కలెక్టర్ రీహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటుకు అంగీకరించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని మీడియాతో పాటు ప్రజలందరూ మత్తు పదార్థాల కు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని, పేర్కొన్నారు.. అంతకు ముందు సైక్రియాటిస్ట్ శివ గంజాయి వల్ల కలిగే నష్టాలు, గంజాయి తీసుకున్న వారి లక్షణాలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గంజాయికి సంబంధించిన వార్తల పై జిల్లా పౌర సంబంధాల అధికారి యు.వెంకటేశ్వర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాసులు, ఎక్సైజ్ ఈ ఎస్ బి చాణక్య తదితరులుపాల్గొన్నారు.

మహిళలకు ఎక్కువగా రొమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రపంచవ్యాప్తంగా మహిళలు ప్రధానంగా రొమ్ము గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లతో బాధపడుతున్నారని మిర్యాలగూడ ఐ ఎం ఏ అధ్యక్షురాలు డాక్టర్ జీవన జ్యోతి తెలిపారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్‌లో ఇండియన్ సొసైటీ ఆఫ్ కాల్పోస్కోపి అండ్ క్లినికల్ పథాలజీ అనుబంధ నల్లగొండ గైనకాలజిస్టుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కాల్పోస్కోపి వర్క్ షాప్ లో ఆమె పాల్గొని మాట్లాడారు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా వచ్చే జబ్బులు వాటి నివారణపై వర్క్ షాప్ లో అవగాహన కల్పించారు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్లను వ్యాక్సిన్ ద్వారా నివారించవచ్చని తెలిపారు .2030 నాటికి గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లను నివారించాలన్న ఆశయంతో ఇండియన్ సొసైటీ ఆఫ్ కాల్పోస్కోపీ అండ్ క్లినికల్ పథాలజీ పనిచేస్తుందన్నారు తొలి దశలో క్యాన్సర్ ను గుర్తించినట్లయితే వ్యాధి బారిన పడిన మహిళలు చికిత్స ద్వార సాధారణ జీవితం గడపవచ్చన్నారు.వర్క్ షాప్ లో నల్లగొండ స్త్రీ వ్యాధి వైద్య నిపుణుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆర్ మంజుల కార్యదర్శి డాక్టర్ రాజేశ్వరి ప్రవీణ్ ఇండియన్ సొసైటీ ఆఫ్ కాల్పోస్కోపీ అండ్ క్లినికల్ పెథాలజీ అధ్యక్షురాలు డాక్టర్ లీల కామినేని మెడికల్ కాలేజ్ హెచ్ ఓ డి డాక్టర్ ప్రసన్న లత జ్యోతి హాస్పిటల్ డాక్టర్ అమూల్య తదితరులు పాల్గొన్నారు.

అప్పులబాధ తాళలేక గిరిజన రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దవూర

చేసిన అప్పులు తీరవనే బాధతో మనో వేదన చెంది పురుగుల మందుతాగి గిరిజన రైతు పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన సోమవారం పెద్దవూర మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చింతపల్లి తండాకు చెందిన జటావత్ కృష్ణ (40) అను అతను గ్రామంలో ఉంటూ తనకు గల వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ ఉంటున్నారు. తన భూమిలో పంట సాగు కోసం మరియు బత్తాయి తోటలో నీటి వసతి కోసం కృష్ణ బోర్లు వేయించగా అట్టి బోర్ల లో నీరు పడకపోవడంతో ఇబ్బందికి గురయ్యాడు.పంట ఎండిపోవడానికి వచ్చింని వ్యవసాయం కోసం తెచ్చిన అప్పులు పెరిగిపోయాయి. అప్పులు తీరవనే బాధతో కృష్ణ సోమవారం ఉదయం దాదాపు 09 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లి పురుగుల మందు సేవించి పెద్దగూడెం స్టేజి వద్దఉండగా కుటుంబ సభ్యులకు విషయం తెలుసుకోని అతన్ని చికిత్స నిమిత్తం సాగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయినాని పోలీసులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి సంతానం కలరు. మృతుని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయస్తున్నానని ఎస్ఐ వీరబాబు తెలిపారు.



మంచినీటి సమస్య పరిష్కరిస్తాం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో మంచినీటి సమస్య లేకుండా చూస్తామని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కడపర్తి రోడ్డు మార్కెట్ యార్డులో అమృత్ పథకంలో నూతనంగా నిర్మిస్తున్న ట్యాంకు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 20వ వార్డులో మంచినీరు అందించడమే ఈ పథకం ఉద్దేశం అన్నారు. పట్టణంలో మూడు ట్యాంకుల నిర్మాణం కోసం అమృత్ పథకం ద్వారా రూ. 25 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ మురారి శెట్టి ఉమారాణి, కమిషనర్ డి బాలయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రూ.2లక్షలకంటే ఎక్కువగా ఉన్న రుణాన్ని వడ్డీతోసహా చెల్లించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



రుణమాఫీ పథకంలో భాగంగా బ్యాంక్‌లో రూ.2లక్షల కంటే ఎక్కువగా ఉన్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించి రూ.2లక్షల రుణమాఫీ పొందాలని ఏడీఏ పోరెడ్డి నాగమణి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ఇప్పటివరకు ప్రభుత్వం కుటుంబానికి రూ.1.50లక్షలు రైతులకు మాఫీ జరిగిందని, మూడవ విడత రుణమాఫీ కింద రూ.2లక్షలు వరకు రైతులు లబ్ధి పొందడానికి రూ.2లక్షలు మినహాయించి మిగిలిన డబ్బులను వడ్డీతో సహా సంబంధిత బ్యాంకులో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏవో సరిత, ఏఈవోలు పాల్గొన్నారు.

నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ పై నెగ్గిన అవిశ్వాసం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ పై సోమవారం పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉండగా వారిలో 16 మంది అవిశ్వాసానికి తీర్మానానికి మద్దతుగా నిలిచారు. మిగిలిన నలుగురు సభ్యులు అవిశ్వాస తీర్మానానికి హాజరు కాలేదు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ పీఠాన్ని బీఆర్ఎస్ పార్టీ కోల్పోయింది.

నూతనంగా ఏర్పడిన నకిరేకల్ మున్సిపాలిటీకి 2021లో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీ మొత్తం 20 స్థానాల గాను 11 స్థానాల్లో విజయం సాధించింది. మరొకరు స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. నాడు మాజీ ఎమ్మెల్యే వీరేశం అనుచరులు ఫార్వర్డ్ బ్లాక్ నుంచి పోటీ చేసి ఆరు స్థానాలలో విజయం సాధించారు. రెండు స్థానాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఈ క్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మెన్ పదవి బీసీ రిజర్వు కావడంతో రాచకొండ శ్రీనివాస్ గౌడ్ నకిరేకల్ మొట్టమొదటి చైర్మెన్ ఎన్నికయ్యారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోవడంతో నాటి బీఆర్ఎస్ కౌన్సిలర్లు సగానికి ఎక్కువ కాంగ్రెస్ పార్టీలో చేరారు.



అనంతరం సోమవారం చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ పై అవిశ్వాసం పెట్టగా బీఆర్ఎస్ నకిరేకల్ మున్సిపాలిటీ కోల్పోయింది.

మున్సిపల్ చైర్మెన్ పదవి దక్కేదెవరికో...?

2023 ఎన్నికలలో తన చరిష్మాతో భారీ మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే వేముల వీరేశం తాజాగా మున్సిపల్ చైర్మెన్ అవిశ్వాసంలో చక్రం తిప్పారు. అయితే తదుపరి చైర్మెన్ పదవి ఎవరికి దక్కనుంది అనే ప్రశ్న కౌన్సిలర్లు మొదలైంది. ప్రస్తుతం వీరేశం వర్గంలో ఉన్న గౌడ (బీసీ) కౌన్సిలర్లకు ఈ పదవి దక్కనున్నట్లు తెలుస్తుంది. అది కూడా మొదటి నుండి ఆయనతో అత్యంత సన్నితంగా ఉన్న వ్యక్తికే చైర్మెన్ దక్కే అవకాశాలున్నాయి. మరి ఎమ్మెల్యే వీరేశం ఆశీస్సులు ఎవరికి ఉన్నాయో తెలియాలంటే వేచి చూడాల్సిందే.

ఆర్డీవో సమక్షంలో అవిశ్వాస తీర్మానం

నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి 16 మంది కౌన్సిలర్లు మద్దతుగా నిలిచారని నల్గొండ ఆర్డిఓ, ప్రిసైడింగ్ అధికారి రవికుమార్ తెలిపారు. సోమవారం నకిరేకల్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నకిరేకల్ కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 16 మంది మద్దతుగా నిలిచారన్నారు. వ్యతిరేకంగా ఏ ఒక్కరు కూడా ఓటు వేయలేదన్నారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ కు నివేదించనున్నట్లు తెలిపారు. అవిశ్వాస తీర్మాన కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాలయ్య, తహసిల్దార్ జమీరుద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'పెండింగ్ డీఏలను విడుదల చేయాలి'



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

పెండింగ్ డీఏలను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి జి. వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం సంఘ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. జిల్లా కోశాధికారి జి. వెంకటయ్య మండల శాఖ అధ్యక్షులు పీ. కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిలుక రమేష్‌తో కలిసి మండలంలోని నశీంపేట, రామోజీ తండా, పుప్పాల గూడెం, ముక్కుడుదేవులపల్లి, గట్టికల్, మోడల్‌స్కూల్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మోడల్ స్కూల్లో టీచర్ల బదిలీలు పదోన్నతులు నిర్వహించాలని, మినిమం బేసిక్ అమలు చేయాలని, మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సన్నీల అంజయ్య, మీర వంశీ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-నూతనకల్



ఇటీవల మండల పరిధిలోని వెంకెపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం గ్రామశాఖ నాయకులు కలిసి మండల పాల్వాయి నాగరాజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ పంపిన 50 కేజీల బియ్యం, ఐదు వేల రూపాయలను అందజేశారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట చంద్రారెడ్డి సైదులు గౌడ్ కుంట బుచ్చిరెడ్డి పాల్వాయి పరశు రాములు పాల్వాయ్ రవి సాయి రెడ్డి ఆది రెడ్డి కార్తీకు పరుశరాములు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఖాళీ బిందెలతో నిరసన

- నాలుగు నెలలుగా నీళ్లు రావడంలేదని తహాశీల్దార్ కార్యాలయంలో నిరసన

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలోని 4వ వార్డులో గత నాలుగు నెలలుగా నీళ్ల రాక ఇబ్బందులు పడుతున్నామంటూ సోమవారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో ఖాళీ బిందెలతో మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కోట రామస్వామి మాట్లాడుతూ.. కాలనీలో సుమారుగా 50 కుటుంబాలు పైగా జీవిస్తున్నారని, గత నాలుగు నెలలుగా నీళ్ల రాక ప్రజలు ఇబ్బందులు



పడుతున్నారన్నారు. నీళ్ల కష్టాలపై అధికారులకు, రాజకీయ నాయకులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో.. చేసేదేమీ లేక తాము ఇలా తహాశీల్దార్ కార్యాలయంలో కాళీ బిందెలతో నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు. అనంతరం తహాశీల్దార్ కంతమయ్యకు వినతిపత్రం అందజేశారు. ఇట్టి విషయంపై తహాశీల్దార్ స్థానిక కార్యదర్శి శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకుని సమస్యను వెంటనే పరిష్కరించి, కాలనీ ప్రజలకు నీళ్ల అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు గోపగాని త్రివేణి, కొండ నాగమ్మ, సోమలక్ష్మి, కొండ నాగమ్మ, కొండ వెంకన్న, రామగిరి వెంకన్న, నాగమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ, సంప్రదాయానికి ప్రతీక బోనాలు



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాలు ప్రతీక అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉమ్మడి రాఘవపురం గ్రామంలో బోనాల పండుగ పురస్కరించుకొని ముత్యాలమ్మ అమ్మవారిని ఆయన దర్శించుకుని మాట్లాడారు. ప్రతి సంవత్సరం బోనాల పండుగ నిర్వహించట ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరికలను తీర్చాలని కోరుకుంటున్నారన్నారు. బోనాల నైవేద్యం సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు అర్జునుడు శ్రీశైలం మాజీ సర్పంచ్ గుండాల గంగులు బయ్య చిన్న కోటయ్య కట్ట వీరారెడ్డి కారింగుల లింగ మూర్తి మండ వ శ్రీను మహిళలు గ్రామ పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.



నల్లబండగూడెంలో ఫీవర్ సర్వే

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న దృష్ట్యా వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది సోమవారం ఫీవర్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జ్వరాలతో ఉన్న రోగులను గుర్తించి రక్త నమూనాలను సేకరించి చికిత్స అందించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను తెలియజేస్తూ దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆరోగ్య విద్యను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ వో ఉపేందర్, పీహెచ్ఎన్ అనంత లక్ష్మి, సూపర్వైజర్ ఉమామహేశ్వరి, యాతాకుల మధుబాబు, నరసింహ, పరమేశ్వరి, గోపమ్మ గ్రామ కార్యదర్శి రజని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దశరథ మృతి పార్టీకి తీరని లోటు



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు

నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) నాయకులు ముంత దశరథ మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ముంత దశరథ సంస్మరణ సభను పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దశరథ నిరంతరం పార్టీ కోసం ఎర్రజెండా పక్షాన నిలబడి నిజాయితీగా పనిచేశారని కొనియాడారు. తుదిశ్వాస విడిచే వరకు ఎర్రజెండా కోసం అజేయంగా నిలిపేందుకు శ్రమించారని తెలిపారు. పార్టీ అభివృద్ధికి అంకితమై పనిచేసిన మంచి కార్యకర్తని కొనియాడారు. పార్టీకి మిలిటెంట్‌గా కార్యకర్త పనిచేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా పార్టీ విధానానికి కట్టుబడి పనిచేసిన కార్యకర్తన్నారు. పేద రైతు కుటుంబంలో పుట్టినప్పటికీ నీతిగా నిజాయితీగా పార్టీ కోసం పని చేశారని చెప్పారు. అంతకు ముందు దశరథ చిత్రపై దానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సై దులు అధ్యక్షన జరిగిన ఈ కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకల పల్లి రాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, ఎం ముత్యాలు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ లు రావుల పెంట బ్రహ్మం,రేఖ లింగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ నిడికొండ శంభయ్య, ములకలపల్లి సైదులు, ఇంటూరి హుస్సేన్, ములకలపల్లి నాగరాజు, పేరబోయిన నాగలిం గం, అత్తర్ పాషా పాల్గొన్నారు.

గురుకుల సమస్యల పరిష్కారానికి కృషి

- గురుకులాల డిప్యూటీ సెక్రెటరీ ప్రసాద్

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర గురుకులాల డిప్యూటీ సెక్రెటరీ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని టీఎస్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల/కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని రిజిస్టర్లను రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల డార్మెంటరీ రూమ్, తరగతి గదులు పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ మేరకు పాఠశాలలో గదులలో ఫ్యాన్లు లేవని భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల/కళాశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని తెలిపారు. ప్రస్తుతం గెస్ట్ టీచర్లతో విద్యాబోధన కొనసాగిస్తున్నామని తెలిపారు. త్వరలో పాఠశాలకు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్‌ను నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటాలి

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు

నవతెలంగాణ-తిరుమలగిరి

పాఠశాల స్థాయిలోనే ప్రతిఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసులు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పాఠశాల స్థాయినుంచే క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదం చేస్తాయని అన్నారు. పోటీలకు సమన్వయ కర్తలుగా, తండు ప్రభాకర్, పిఇటీ పెరుమాళ్ళ రాజీవ్ వ్యవహరించగా, టీచర్స్ డాక్టర్ మేడబోయిన లింగయ్య, కె సంతోష్,యస్ బాలకిషన్, కె .సీత, పి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎల్ చరణ్ నాయక్

నవతెలంగాణ-నూతనకల్

వర్షాకాలపు సీజన్లో వచ్చే డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎల్ చరణ్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మీర్యాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి వస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు



కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన, టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా ఒంటివ్యాధులు సంభవిస్తాయని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లింగారెడ్డి ప్రధానోపాధ్యాయులు వెంకన్న, వనిత ఆశ కార్యకర్తలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-చివ్వెంల

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ సంఘం ముందుంటుందని సూర్యాపేట జిల్లా కార్యదర్శి బండి పాపిరెడ్డి అన్నారు. చివ్వెంల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాపిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ డిఏలు, తక్షణమే పిఆర్సి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం కుడకుడ, అయిలాపురం, కోమటికుంట, వట్టిఖమ్మంపహాడ్, చివ్వెంల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ పల్లె అనిల్ కుమార్, జిల్లా సోషల్మీడియా కన్వీనర్, చివ్వెంల మండల అధ్యక్షులు దురుసోజు శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి సైదా, శంకర్, యాదయ్య పాల్గొన్నారు.



రాష్ట్ర అధికార ప్రతినిధిగా నల్గొండ వీరన్న

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఆత్మకూరు మండలం తుమ్మల పెన్ పహాడ్‌కు చెందిన నల్గొండ వీరన్న నియామకం అయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సంఘం సమావేశంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు శ్రీరామ్ సదానందం, రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుతడి రవి కుమార్ చేతులమీదుగా నియామకం పత్రం అందుకున్నట్లు ఆయన తెలిపారు. సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియమాకంనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

అల్లం ఉమారాణి మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్‌రెడ్డి సతీమణి అల్లం ఉమారాణి ఆదివారం రాత్రి మృతిచెందారు. సోమవారం భౌతికఖాయానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టిపిసి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ మాజీ జెడ్పిటిసి గళ్ళ వెంకటేశ్వర్లు పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ రావు చిట్యాల అమర్నాథరెడ్డి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పర్సనల్ అసిస్టెంట్ కోట రామిరెడ్డి మన్సూర్ అలీ బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి సిపిఐ పార్టీ నాయకులు గుండు వెంకటేశ్వర్లు కంబాల శ్రీనివాస్ తదితరులు నివాళులర్పించి సంతాపం తెలియజేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్.. వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-కోదాడరూరల్

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు జైలు శిక్ష విధించిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. టౌన్ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన బి సత్యనారాయణ అనే వ్యక్తి మద్యం సేవించి తన ద్విచక్ర వాహనం నడుపుతుండగా.. పోలీస్ సిబ్బందితో వాహనాల తనిఖీలు చేస్తుండగా సదరు సత్యనారాయణ మద్యం సేవించి వాహనం నడుపుతు పట్టు పడ్డాడు. సదరు వ్యక్తిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ ముందు ప్రవేశ పెట్టగా సదరు ముద్దాయికి 3 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరచారని తెలిపినారు.

రాజీవ్ గాంధీ ఆశయాలను సాధిస్తాం



- టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన ఆశయాలను సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ హత్య గావింపబడిన శ్రీపెరంబుదూరు నుండి ప్రారంభించబడిన రాజీవ్ జ్యోతి యాత్ర సోమవారం సూర్యాపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు రాజీవ్ జ్యోతి యాత్రికులకు దురాజ్ పల్లి వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఈనాడు కార్యాలయం వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన తర్వాత రాజీవ్ జ్యోతిని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం వైట్ హౌజ్‌లో జరిగిన సమావేశంలో దామోదర్ రెడ్డి మాట్లాడారు. రాజీవ్ జ్యోతి యాత్ర లో పాల్గొంటున్న చెన్నై కార్పోరేటర్ శామ్యూల్ ఆధ్వర్యంలోని బృందం సభ్యులను ఆయన అభినందిస్తూ వారికి సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం యాత్ర జిల్లా కాంగ్రెస్ కార్యాలయం చేరుకున్న సందర్భంగా యాత్రికులకు స్వాగతం పలికిన అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు మాట్లాడుతూ ఈ యాత్ర 10 రాష్ట్రాల గుండా దాదాపు 3000 కి.మీ.లు కొనసాగి న్యూఢిల్లీ లోని రాజీవ్ స్మారక స్థలం వీర్ భూమి కి చేరుకుని సర్వమత ప్రార్థనలు చేసిన అనంతరం ముగుస్తుందన్నారు.

ఎటువంటి అసౌకర్యం జరుగకుండా, యాత్ర సజావుగా సాగేందుకు ఏర్పాట్లు చేసిన రాంరెడ్డి దామోదర్ రెడ్డికి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు రాజీవ్ జ్యోతి యాత్రలో పాల్గొంటున్న యాత్రికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు బైరు శైలేందర్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరన్న నాయక్, కందాళ వెంకట రెడ్డి, కౌన్సిలర్ లు ఎలిమినేటి అభినయ్, గండూరి రమేష్, కుంభం రాజేందర్, చెంచల శ్రీనివాస్, నాగుల వాసు, రుద్రంగి రవి, అక్కినేపల్లి జానయ్య, తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి, గడ్డం వెంకన్న, నరేందర్ నాయుడు, ఎలగందుల సాయినేత,రావుల రాంబాబు, కక్కిరేణి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఈగా దయాకర్ గుప్తాకు సేవా వైభవరత్న అవార్డు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రానికి చెందిన ఆధ్యాత్మిక సామాజిక సేవకులు ఈగ దయాకర్ గుప్తాకు సేవ వైభవరత్న అవార్డు వరించింది. వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి ప్రతి సంవత్సరం హైదరాబాద్ కు చెందిన శ్రీ లలిత కళా సమాఖ్య ఆధ్వర్యంలో అవార్డులు ప్రధానం చేస్తుంటారు.ఈ క్రమంలో సోమవారం సికింద్రాబాద్ లోని హరిహర కళ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఈగా దయాకర్ గుప్త అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లలితా కళా సమితి, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేసినట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రం లతో పాటు పలు రాష్ట్రములలో ఆధ్యాత్మిక, సామజిక సేవలు అందించిన సుమారు 120 మందికి సేవా వైభవ రత్న అవార్డులను ప్రధానం చేసి స్వర్ణ కంకణం, మెమెంటో, అవార్డు సర్టిఫికెట్, మెడల్, శాలువా తో సత్కరించినట్లు ఆయన వివరించారు. సామజిక సేవను గుర్తించి సేవా వైభవ రత్న అవార్డు ప్రధానం చేసినందుకు శ్రీ లలితా కళా సమాఖ్య వారికి ధన్యవాదములు తెలిపారు, ఈ అవార్డు పొందినందుకు సమాజానికి ఇంకా సేవ చేసే భాద్యత పెరిగిందని పేర్కొన్నారు.

రైతులు పంట వివరాలను నమోదు చేసుకోవాలి



- ఏఈఓ నేరెళ్ల సత్యం

నవతెలంగాణ-అర్వపల్లి

పంటలు వేసిన ప్రతి రైతూ తమ యొక్క పంటల వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని ఏఈఓ నేరెళ్ళ సత్యం అన్నారు. మండల పరిధిలోని అడివేముల గ్రామంలోక్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి, ఆన్ లైన్‌లో నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట నమోదు వలన రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు పీఏసీఎస్ సీఈఓ మేడబోయిన రామస్వామి,బంటు యాదగిరి, పిట్టల సైదులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

108 మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ-మునగాల

65వ నెంబర్ జాతీయ రహదారిపై ఉన్న మునగాల మండలానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 108 కేటాయించడం పట్ల సామాజిక కార్యకర్త గంధం సైదులు హర్షం మరియూ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల కేంద్రానికి 108 రావటంతో గ్రామం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం అధికారులు 108ను రద్దు చేశారని గుర్తుచేశారు. ఈ విషయమై మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తెచ్చానని చెప్పారు స్పందించిన మంత్రి మండలానికి 108మంజూరు చేయించారని తెలిపారు. ఈ సందర్భంగా బరకత్ గూడెం గ్రామపంచాయతీ ముందు వచ్చిన అంబులెన్స్‌కు సామాజిక కార్యకర్త గంధం సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రవి కొబ్బరికాయ కొట్టి



స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాయల సతీష్, బోనాల శ్రీధర్, శ్రీను పాల్గొన్నారు.

'విద్యార్థి ఉద్యమాల్లో ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటం'

నవతెలంగాణ-మునగాల



దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలలో అలుపెరగని ఉద్యమాలుని ర్వహించింది ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమేనని సంఘం మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సీతారాం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఎం. యశ్వంత్, ముస్తఫా, గోపి, బుచ్చిబాబు, శివ పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం కాచారం సోమవారం, శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి కైలాసపురం ఆలయంలో అమ్మవారిని ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనారాయణ, నాగులపంచమి, బోనాల పండుగ ముగింపు వేడుకల సందర్భంగా విచ్చేసిన బీర్ల ఐలయ్యని ఆలయ నిర్వాహకులు వంగపల్లి అంజనేయ స్వామి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజ్‌గౌడ్, యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ ముక్యర్ల మల్లేష్‌యాదవ్, ,గుండ్లపల్లి భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రపాలనగరం గ్రామవాసికి డాక్టరేట్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన తవుటం ఉమామహేశ్వర్‌కు అతమర్ ఇంటర్నేషనల్ టెక్నాలజీ యూనివర్సిటీ (ఏఐటియు) ప్రకటించిన డాక్టరేట్‌ను మనం ఫౌండేషన్ సర్టిఫైడ్ ఆర్గనైజేషన్ ఆదివారం హైదరాబాదులోని సిటీ కల్చరల్ సెంటర్‌లో ప్రదానం చేశారు. ఉమామహేశ్వర్ ఎన్నో వందల గ్రామాలలో ఉచిత ఐ క్యాంపులు నిర్వహించి వేలమందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. అంధత్వాన్ని నిర్మూలించడంలో విశేష కృషి చేయడం ద్వారా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పురస్కారం దక్కడంతో గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, ఆయన స్నేహితులు ఆయనకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



మూడుముళ్లకు వేళాయె..!

- శ్రావణంలో శుభముహూర్తాలు
- కిటకిటలాడుతున్న దుకాణాలు
- ఫంక్షన్ హాళ్ల ముందస్తు బుకింగ్
- ఈవెంట్ మేనేజర్లు, ఫొటోగ్రాఫర్లు, బ్యూటీషియన్లకు గిరాకీ

నవతెలంగాణ-బొమ్మలరామారం

మూడునెలల మూఢం తర్వాత శ్రావణమాసం ప్రారంభమైంది. ఐదారురోజుల నుంచి శుభ ముహూర్తాలు మొదలయ్యాయి. పెండ్లిండ్లు, నూతన గృహప్రవేశాలు, ఇతర శుభకార్యాలకు మంచిరోజులు వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే ఫంక్షన్‌హాలు,ఫొటో, వీడియోగ్రాఫర్లు, ఈవెంట్ మేనేజర్లు, బ్యాండు మేళాలు, పూలు తదితర వాటికి గిరాకీ పెరిగింది. బంగారం, బట్టలషాపుల్లో వధూవరుల కుటుంబసభ్యులు కొనుగోలు బిజీగా ఉంటున్నారు. దీంతో ఆ దుకాణాలు కిటకిటలాడుతున్నాయి.

ముందుగానే ఫంక్షన్‌హాల్ బుకింగ్

పెండ్లి తేదీ ఖరారైన రోజునే ఫంక్షన్‌హాల్‌లో బుకింగ్ చేసుకున్నారు.వీటి అద్దె రూ.40 నుంచి మొదలైన రూ.3 లక్షల వరకు ఉన్నాయి. దాదాపు ఉమ్మడి జిల్లాలో ఫంక్షన్ హాలులో ఇప్పటికె నెలరోజుల వరకు బుకింగ్ పూర్తయినట్టు యజమానులు పేర్కొంటున్నారు.

సినిమా టింగ్‌లో తలపించేలా...

సినిమా టింగ్‌లో తలపించేలా... పెండ్లివేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ముందుగానే ప్రీవెడ్డింగ్‌గా షూట్ చేస్తున్నారు.దీంతో ఫొటో, వీడియో గ్రాఫర్లకు గిరాకీ పెరగడం.ఈవెంట్ మేనేజర్ల ప్రోగ్రాం ఆర్గనైజర్లు పెండ్లిపనుల నిర్వహణలో బిజీబిజీగా ఉన్నారు.అదే విధంగా వేడుకల్లో వధూవరులు అందంగా కనిపించడానికి బ్యూటీషియన్లను సంప్రదిస్తున్నారు. ప్యాకేజ్ కింద రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లిస్తున్నారు.ఇలా మంగళ వాయిద్యాలు, ట్రావెల్స్ వాహనాలు, పూలంకరణ, టెంట్ సామగ్రి, వంటల నిర్వాహకులు ఆర్కెస్ట్రా, పురోహితులు, ఇవేట్ మేనేజర్లకు, పెండ్లిండ్ల సీజన్‌లో గిరాకీ లభిస్తోంది.



పూలు తప్పనిసరి...

ఏదైనా శుభకార్యాలకు పూలు తప్పనిసరి, మల్లె, బంతి, చామంతి, గులాబీ తదితర పూలకు డిమాండ్ ఉంది. వివిధ రకాల దండలు, మాలలు, డిజైన్స్ డెకరేషన్, ఈవెంట్ మేనేజర్లు, ఆర్గనైజర్లు పూలు వినియోగిస్తుంటారు. వధూవరుల కుటుంబసభ్యులతో ఉమ్మడి జిల్లాలో షాపింగ్‌మాల్స్ కళకళలాడుతున్నాయి.

శుభ ముహూర్తాల తేదీలు..

ఈ నెల 5,7,11,14,18,21,22,23,24,25,28,29,30వ తేదీల్లో వివాహాలకు శుభముహూర్తాలు ఉన్నాయి.ఉమ్మడి జిల్లాలో నెల రోజుల్లో దాదాపు 25 వేల నూతన జంటలు పెళ్లి బంధంతో ఏకం కానున్నారని మర్యాల గ్రామానికి చెందిన పురోహితుడు పెద్ది శశిధర్ శర్మ తెలిపాడు.

చేతినిండా పని దొరికింది
వి.అనిల్ డెకొరేటర్, ఈవెంట్ మేనేజర్



పెండ్లి డెకరేషన్ల కోసం డిజైన్లు తయారు చేస్తుంటాం.వధూవరులు కుటుంబీకుల అభిరుచికి అనుగుణంగా డిజైన్లు చేస్తాం. మూఢంకారణంగా మూడు నెలల తర్వాత శ్రావణమాసంలో చేతినిండా పని లభించింది.

ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు ఫైన్‌వేసే సెక్షన్ 106(1)(2)లను రద్దు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు పదేండ్ల శిక్ష, రూ.7లక్షల ఫైన్ వేసే భారత న్యాయసంహితలోని సెక్షన్ 106(1)(2) లను రద్దు చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా నగరంలో జరుగుతున్న ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రం తరుపున కల్లూరి మల్లేశం రిపోర్ట్ ప్రవేశపెట్టి మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు నష్టం చేసే చట్టాలు బీఎన్ ఎస్‌లో వచ్చాయని, వాటిని ప్రభుత్వం రద్దు చేయడం కోసం, రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం, సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం జాతీయ స్థాయిలో పోరాటాలు చేయాలని సమావేశాలు పిలుపు నిచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫ్రీబస్సు వల్ల ఉపాధికోల్పోయిన ఆటో, క్యాబ్ కార్మికుల సమస్యలను జాతీయ కమిటీ సమావేశాల దృష్టి తీసుకెళ్లామని, కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవడం కోసం భవిష్యత్ ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం తెలంగాణ రాష్ట్రం నుండి ఆలిండియా నాయకులు వీఎస్.రావు, రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, నాయకులు ఉపేందర్, అజయ్‌బాబు, విక్రమ్ పాల్గొన్నారు.





ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలందించిన అర్జీలను ప్రత్యేకదృష్టితో సత్వరమే పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 72 అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ శాఖ 55, ఎంప్లాయిమెంట్ 5, పంచాయతీరాజ్ 4, అటవీ శాఖ 2, మున్సిపాలిటీ 2, శిశు సంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానికసంస్థల అదనపు కలెక్టర్ కే గంగాధర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభారాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్‌ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

16న సదస్సు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 16న సీపీఐ ఆధ్వర్యంలో దినేష్‌నిగార్డెన్‌లో నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం సీపీఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ అధ్యక్షులు చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు,జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, పోతు ప్రవీణ్, బొడ్డు ఆంజనేయులు,పరుశరాములు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-రాజపేట

మండలంలో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం కోరారు.సోమవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ మండల జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘునాథపురాన్ని మండలం చేయాలని కోరారు.ఈసమావేశంలో గొడుగు నరసింహులు,పుట్ట గణేష్, మూలపోషయ్య, పంజాల రాజు, బాల్ద కర్నాకర్, రచ్చ నర్సింహులు, గోల్లూరి రాములు ,మంగ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సరస్వతి కాలేజీలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-రాజపేట

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రాజపేటలోని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలలో సోమవారం మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులను సమావేశపరిచి కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ పిల్లలకు మాదకద్రవ్యాల వలన ఎంతో మంది జీవితాలు చీకటిమయమవుతున్నాయని, నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా సరైన మార్గంలో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు పార్వతి, భాగ్యలక్ష్మి చంద్రకళ, భారతి పాల్గొన్నారు.

ప్రభుత్వస్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలోని నెహ్రూనగర్‌లో చలిమిడి వెంకటేష్ రోడ్డుకు ఉన్న 80 గజాల గ్రామపంచాయతీ స్థలాన్ని ఆక్రమించారని సోమవారం గ్రీవెన్స్ లో అడిషనల్ కలెక్టర్‌కు రాక్స్ యూత్ సభ్యులు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణం కట్టడంపై పూర్తి విచారణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాక్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించి ఇండ్లలోకి పంపించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు అఖిలపక్ష ఆధ్వర్యంలో లబ్దిదారులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ లబ్దిదారులను ఇబ్బందిపెట్టకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు బట్టురామచంద్రయ్య, ఆంబోతుకిరణ్ కుమార్, బట్టుపల్లి అనురాధ, మాయకృష్ణ, వేషాలఅశోక్, రత్నపురం బలరాం, దిడ్డికాడ భగత్, చంద మహేందర్, పుట్ట రమేష్, చింతల మల్లేష్, లబ్దిదారులు పాల్గొన్నారు.



మెడికల్ కాలేజీ కోసం భూపరిశీలన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మల్లాపూరం సోమవారం, గ్రామ రెవెన్యూ పరిధిలో 64 వ సర్వే నెంబర్‌లో మెడికల్ కాలేజీ కోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కలెక్టర్ హనుమంతు కె.జెండగేతో కలిసి మెడికల్ కాలేజీకి అవసరమయ్యే 20 ఎకరాల భూమిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో అమరేందర్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ ఎంపీపీ కర్రె విజయవీరయ్య, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





లక్ష్మీ నేటి తరానికి ఆదర్శనీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధురాలు లక్ష్మి త్యాగం,నేటి తరానికి ఆదర్శనీయమని ఆలేరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన మంత్రి లక్ష్మి కిష్టయ్య(93)ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్‌బీహెచ్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమెను స్ఫూర్తిగా తీసుకుని,నేటి యువత దేశభక్తిని అలవర్చుకొని,గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆమె తమ బ్యాంక్ కస్టమర్ కావడం తమ అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ యాకుబ్, మంత్రి దేవేందర్,సన్నీ,బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

అఖిల భారతయాదవ మహాసభ మండల నూతనకార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ మండల నూతన కార్యవర్గాన్ని నూతన అధ్యక్షులు చినుకని మల్లేశ్‌యాదవ్ సోమవారం ప్రకటించారు. ఉపాధ్యక్షునిగా గజ్జి పాండుయాదవ్, ఈద్దుల మస్తాన్, ఎర్రసాని సతీశ్‌యాదవ్, దేశబోయిన యాదయ్య, గుండెబోయిన ఇస్తారి, సత్యనారాయణ, ప్రధానకార్యదర్శులుగా గంగనబోయిన వెంకటేష్, మార్గం నర్సింహ, కార్యదర్శులుగా ఎర్రగోని శ్రీనివాస్, దంటిక శంకర్, రేఖ పాపయ్య, మెండె మల్లేశ్, పాక రమేశ్, ఎర్రగోని బాలమల్లు, కోశాధికారిగా బక్కతట్ల యాదగిరి, మరికొంతమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్, సీనియర్ నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, చిలుకల శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



పాఠశాలకు మెటీరియల్ బహూకరణ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 1991-92 ఎస్‌ఎస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు సోమవారం టేబుల్స్,కార్పెట్స్,స్టేజి బ్యాక్‌గ్రౌండ్ మెటీరియల్స్ పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు జక్కిడి వెంకట్ రెడ్డి,ఉప్పల శ్రీనివాసులు,జక్కిడి చంద్రారెడ్డి,దేశగోనికృష్ణ,గూడూరు ఇంద్రసేనారెడ్డి, ఎండి.ఫెరోజ్ ఖురేషి, మహేశ్వరం సంజీవ,ఎర్రోళ్లగాలయ్య, చిలివేరుఅంజయ్య, దూసరినారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నెమిలహైస్కూల్‌లో ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహన

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెమిలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం పోలీసులు అవగాహన కల్పించారు.పాఠశాలలో గతంలో శిక్షణ పొంది సైబర్ అంబాసిడర్లుగా సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో వారి అనుభవాలను చెప్పించారు.ఈ సందర్భంగా ఎస్సై ఉపేందర్ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన,వాటి నుండి ఎలా తప్పించుకోవాలి, బాల్యవివాహాల, పట్ల చైన్‌స్నాచింగ్, మహిళలపై జరిగే వేధింపుల నిరోధం మొదలైన అంశాలపై న కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్‌రెడ్డి,ఎస్.వీరస్వామి, మహిపాల్‌రెడ్డి, పి.సరోజ, రాజపేట పోలీసులు ఏఎస్ఐ మైసయ్య,శ్రీనివాస్, బి.రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

విద్యార్థి పోరాటాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్ అని జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ అన్నారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ 89 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షులు వస్త్రాపుల అభిలాష్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ప్రకాష్, ఆకాష్, శివ, సాయి, పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో ఫాతిమా అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.వారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు నక్కిర్త కనకరాజు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖఅధ్యక్షుడు వగల భిక్షపతి,ఎండి బాబు,ఇస్మాయిల్,సలీంఅబ్బాస్ చాంద్‌పాషా, ఎల్లయ్య, ఆగయ్య పాల్గొన్నారు.



సిపిగేట్ ఫలితాల్లో నవభారత్ రాష్ట్ర రెండో ర్యాంక్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

ఉస్మానియా యూనివర్సిటీ శుక్రవారం ప్రకటించిన సీపీగేట్-2024 ఫలితాల్లో భువనగిరి పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ నవభారత్ డిగ్రీ , పీజీ కళాశాల విద్యార్థులు రాష్ట్ర రెండో ర్యాంకుతో పాటు మరెన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్‌గౌడ్ తెలిపారు. ఈ ఫలితాల్లో ఎంఏ ఇంగ్లీషులో రెండవ ర్యాంకు సాధించిన పోకల క్రాని, 17 మంది పలు కోర్సుల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారిని కళాశాల యాజమాన్యం అభినందించింది.ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ గుర్రాల ఎల్లేష్, అధ్యాపక బృందం రమేష్, శ్రీధర్, పద్మ, సంతోష్, బావికా, స్పందన, నవనీత,భరణి, శ్రీకాంత్, రఫిక్, సునీల్, పూల్‌చంద్ పాల్గొన్నారు.



చామల ఉదయ్ చందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

మండలకేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చామల ఉదయ్‌చందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖన్యాయవాది సామ రాజేందంరెడ్డి, చామల భానుచందర్‌రెడ్డి, పిన్నం శ్రీనివాస్, పల్లపురాజు, తుమ్మలవినోద్, బెల్లంకొండ చందు, జంగిటిసన్నీ, మోతే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మగుడి వద్ద ఉన్న షెడ్ల కూల్చివేత

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

పట్టణ కేంద్రం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద జీవన ఉపాధి పొందుతున్న దాదాపు 100 కుటుంబాలకు చెందిన ఆరెకటిక కులసంఘం, కోళ్లఫామ్, కొబ్బరికాయల రేకుల షెడ్లను సమాచారం లేకుండానే అక్రమంగా ఇండస్ట్రియల్‌పార్క్ అథారిటీ వారు సోమవారం కూల్చివేశారని ఆరెకటికల పట్టణ అధ్యక్షులు హీరే కార్ శ్రీనివాస్ తెలిపారు. రేకులషెడ్లను కూల్చివేతను నిరసిస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. జీవనోపాధి పొందుతున్న వారి పొట్టలు కొట్టవద్దని ఇండస్ట్రియల్ పార్క్ అథారిటీ వారిని కోరారు.ఈ కార్యక్రమంలో గట్కురి శ్రీకాంత్,చంద్రశేఖర్, మహేష్,నరేష్, జనార్దన్, నాగమణి, అంజయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | ఆగస్టు 13, 2024 | www.navatelangana.com

మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులచే ప్రతిజ్ఞ

నవతెలంగాణ-చండూరు

స్థానిక మున్సిపల్ కేంద్రంలో అబ్కారిశాఖ, స్థానిక పోలీసుల ఆధర్వంలో మిషన్ పరివర్తన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై సోమవారం విద్యార్థులచే ర్యాలీనిర్వహించి చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. వాటి వల్ల విలువడె అనర్థాల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ వెంకట్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. యువత మత్తు మందు వాడడం వలన శరీరంలో తెలియని మార్పులు చోటు చేసుకుంటాయని, యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని కోరారు. మతు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు తమ లక్ష్యం వైపు దృష్టిని సారించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరి రెడ్డి అపరి ఎస్సైలు కురుమ నాయక్, స్వాతి, పోలీస్ సిబ్బంది, ప్రైవేట్ స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-నాంపల్లి



తెలంగాణ ప్రభుత్వం, ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ ఇందిరా మండలంలోని మహమ్మదాపురం గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రత్యేకంగా బిపి, షుగర్, కీళ్ళ నొప్పులు, మలబద్దత, చర్మరోగాలు, జలుబు, దగ్గు మొదలగు వ్యాధులులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణ్, ప్రవీణ్, రాజు, పల్లె కమలమ్మ రెహమాతభీ, ఆశ వర్కర్ సైదమ్మ పాల్గొన్నారు.

నేర రహిత సమాజ స్థాపనకు ప్రజల భాగస్వామ్యం కీలకం

- గంజాయి ,మాదకద్రవ్య రహిత డివిజన్‌గా నలగొండ సబ్ డివిజన్
- బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే 242 మందిపై కేసులు నమోదు
- డీఎస్పీ కె శివరాం రెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నేర రహిత సమాజ స్థాపనకు ప్రజల భాగస్వామ్యం కీలకమని నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినచో, తాగి వాహనం నడిపినచో కఠిన చర్యలు తీసుకుంటాం.

మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ కృషి...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా,ప్రత్యేక స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా జిల్లాలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ నల్లగొండ జిల్లా ను డ్రగ్స్,గంజాయి రహిత జిల్లాగా మార్చడం కోసం గత రెండు నెలలుగా, ఎప్పటికప్పుడు వివిధ బృందాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణా కి అడ్డుకట్ట వేస్తున్నారు. గంజాయి టెస్టింగ్ కిట్ల ద్వారా గంజాయి సేవించిన వారిని పట్టుబడి చేసి వారి ప్రవర్తనలో మార్పు రావడం కోసం మిషన్ పరివర్తన్ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీస్ కార్యాలయంలో దాదాపు ఇప్పటి వరకు 120 మందికి వారి తల్లిదండ్రుల సమక్షంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ల ద్వారా గంజాయి సేవిస్తే కలిగే దుష్పరిణామాలు నష్టాలు, ఆర్థిక ఇబ్బందులు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పైన కౌన్సెలింగ్ ఇస్తున్నాం.

నేర రహిత సమాజం కోసం నాకా బందీ

ఎస్పీ ఆదేశాల మేరకు,నల్గొండ సబ్ డివిజన్ పరిధిలో సీఐ లు, ఎస్ఐలు , సిబ్బంది సమిష్టి కృషితో నేర రహిత సమాజం కోసం నాకా బందీ ద్వారా కట్టడి ముట్టడి చేసి అసాంఘిక కార్యకలాపాలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపే వారిని,అక్రమ గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డ వారిపై కేసులు నమోదులు చేస్తున్నాం. మిషన్ పరివర్తన్ కార్యక్రమం ద్వారా కళాశాలలు,పాఠశాలలో యువతకు,విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పైన అవగాహన కల్పిస్తున్నాం.

ఇప్పటి వరకు నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలో ..

మిషన్ పరివర్తన్ కార్యక్రమం కింద వివిధ కాలేజీల్లో, స్కూళ్లలో 57 అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాం. నేర నియంత్రణలో భాగంగా, నేరాలు జరగకుండా నల్గొండ పట్టణాన్ని అష్టదిగ్బంధనం చేస్తూ నాకా బందీ కార్యక్రమం వివిధ బృందాలుగా,నార్కోటిక్స్ స్నిపర్ డాగ్స్ టీం తో 6 సార్లు నిర్వహించడం జరిగిందని చెప్పారు.

గంజాయి, మాదకద్రవ్య రహిత డివిజన్‌గా నలగొండ సబ్ డివిజన్

మాదకద్రవ్య రహిత డివిజన్ గా రూపుదిద్దడానికి ఇప్పటివరకు ఐదు గంజాయి కేసులను నమోదు చేసి, 23 మందిని అరెస్టు చేసి జైలుకు పంపించాం. అనుమానం వచ్చిన గంజాయి సేవించే వారిని పోలీస్ స్టేషన్ లో ఉన్నటువంటి టెస్ట్ కిట్ల ద్వారా చెక్ చేయగా 11 మందికి పాజిటివ్ రిజల్ట్ వచ్చాయి. వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి మరల పునరావృతం అయితే, జైలుకు పంపించాల్సి వస్తుందని హెచ్చరించాం. ఇప్పటివరకు మొత్తం 241 మంది గంజాయి సేవించే వారిని అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చాం.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే 242 మందిపై కేసులు నమోదు

ప్రతిరోజు ప్రత్యేక డ్రైవ్‌లు

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేలి 242 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా వారికి 66,950 రూ. జరిమానా విధించాం. అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం వల్ల జరిగే అనర్థాల గురించి తెలియజేస్తూ పట్టుబడిన 274 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ చేశాం. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ లో, ఉన్నటువంటి సిబ్బందితోట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై 7864 కేసులు నమోదు చేశాం. వాటిపై 26,77,705 రూ. జరిమానా విధించడం జరిగిందన్నారు..నెంబర్ ప్లేట్ అనేది ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సీసీ కెమెరాలులో కనిపించే మొదటి సాక్ష్యం కావున ప్రతి ఒక్క వాహనదరునికి అవగాహన కల్పిస్తూ, నెంబర్ ప్లేట్లు లేని 268 వాహనాలను సీజ్ చేసి నెంబర్ ప్లేట్‌ను ఫిట్ చేపించి వారిపై కేసులు నమోదు చేసి పంపించాం. తాగి వాహనం నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై, వారి కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చి, జీవితాలను చిద్రం చేసుకోవద్దని కౌన్సిలింగ్ నిర్వహిస్తూ 650 మందిపై డీడీ కేసులు నమోదు చేశాం. గతంలో పట్టుబడి తిరిగి మరలా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినటువంటి కోర్టు ద్వారా ఏడుగురు వ్యక్తులను జైలుకు పంపాం.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని కట్టంగూరు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 61 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 23 లక్షల 84 వేల చెక్కులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పన్నాలగూడలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఈ పథకం ఉపశమనం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, వివిధ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావదినోత్సవం విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ శోభన్‌బాబు నాయకులతో కలసి ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ నాయకులు రమావత్ మల్లికార్జున్ నాయక్ పెద్దవూర మండల లెఫ్ట్ ఆర్గనైజేషన్ నిర్మాణ బాధ్యులు ఎస్ కె బషీర్ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ రుపావత్ విష్ణునాయక్, మండల నాయకులు సంతోష్ శ్రీరామ్ అఖిల్ సిద్దు జగన్ చరణ్ గణేష్ మధు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా బదనాం చేసే కుట్ర



- నల్లబోలు ఇండస్ట్రీస్ భూములను ప్రభుత్వం జప్తి చేసి పేదలకు పంచాలి
- బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కర్రె వెంకటయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాజకీయంగా తనను బదనాం చేసే కుట్ర కుట్ర జరుగుతుందని మల్లాపురం గ్రామంలో గల సర్వే నంబర్ 424లో వంద ఎకరాల ప్రభుత్వభూమిలో అక్రమంగా నిర్మించిన నల్లబోలు ఇండస్ట్రీస్ తొలగించిన భూమిని జప్తి చేసుకుని, భూమిలేని నిరు పేదలకు పంచాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. కబ్జా చేశామని నల్లబోలు ఇండస్ట్రీస్ అధినేత ధర్మారెడ్డి చేస్తున్న ఆరోపనలు అవాస్తవమని కొట్టిపారేశారు.సోమవారం యాదగిరిగుట్టలో బాధితులు ఎండీ ఖలీల్‌తో కలిసి మీడియాతో మాట్లడారు. సర్వే నంబర్ 424లో 50 ఏండ్ల కింద భూమిని హైదరాబాద్‌కు చెందిన అయేషాబేగం వద్ద కొండల్‌రెడ్డి కొనుగోలు చేసిన్నట్లు చూపుతున్న సరైన ఆధారాలు లేవన్నారు. కొండల్‌రెడ్డి గానీ, ఆయన కుమారులకు గానీ పట్టాదారు పాసుపుస్తకం అమలు చేసుకోలేదో చెప్పాలన్నారు.కొండల్‌రెడ్డి నుండి కండీషనల్ మార్టిగేజ్ చేసుకున్నట్లు చెబుతున్న నల్లబోలు ఇండస్ట్రీస్ అధినేత ఎందుకు పట్టాదారు పాసు పుస్తకం చేసుకోలేకపోయాడో చెప్పాలని డిమాండ్ చేశారు.భూమిలో హక్కు ఉంటే పాసు పుస్తకాలు ఎందుకు అమలు కాలేదో రహస్యం చెప్పాలన్నారు. గతంలో ఉన్న ఇద్దరు తాహసీల్దారు రామకృష్ణ, అశోక్ రెడ్డిలు, నల్లగొండ జిల్లా సబ్ రిజిస్ట్రార్ సైతం ఈ భూమిని ధర్మారెడ్డికి వర్తించదని, పాసుబుక్కులు అమలు చేయడం సాధ్యపడదని చెప్పారన్నారు.ఎస్ సర్వే నెంబర్ 424లో ఆయేషాబేగం కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న వారసత్వ భూమి అని, ఆమెకు సర్వహక్కుల చెందుతాయని కోర్టు నుంచి ఆర్డర్ వచ్చిందన్నారు. అసలైన పట్టాదారు వద్ద నుంచి తామకు 50 ఎకరాలు అమ్మకపు దస్తావేజు కింద కొనుగోలు చేశామని, ధరణి రికార్డుల్లో తమ పేర్లు వస్తున్నాయని, ధరణి పట్టాదారు పాసుపుస్తకాలతో పూర్తి హక్కు తమకే ఉందన్నారు. చట్టప్రకారమే భూమిని కొనుగోలు చేశామని, ఒకవేళ నిజంకాదని నిరూపిస్తే భూమిని వదిలి రాజకీయ సన్యాసం తీసుకునేందుకు సిద్ధమన్నారు. ప్రభుత్వ భూములను పేదలను పంచే వరకు రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు వెల్లడించారు.మూడేండ్ల కింద చెరువుకట్టపై దేవాలయ నిర్మాణానికి కోటి రూపాయలు ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు చేతులేసిండన్నారు. దేవాలయానికి ఆయన పేరునే లిఖించామన్నారు. దేవాలయ నిర్మాణానికి వినియోగించిన కోటి రూపాయలను ఆయన తమకు చెల్లించాలన్నారు. లేనిచో ఆయన పేరును తొలగించి గ్రామ ప్రజల ముందు దోషిగా నిలబెడతామని హెచ్చరించారు.

ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడే పరిష్కరించాలని కలెక్టర్ జిల్లా అధికారులకు సూచించారు.జిల్లా స్థాయితోపాటు, మండల, గ్రామస్థాయిలో సైతం ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.ఎప్పటిలాగే ఈ సోమవారం సైతం వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి కల్పనకు సంబంధించిన సమస్యలు, పెన్షన్ తదితర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులను సమర్పించారు.స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదును స్వీకరించారు.ఈ వారం 69 మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదులను. అందజేశారు.

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 21 రూట్లలో బస్సులు నడపండి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పబ్లిక్‌రవాణా కనెక్టివిటీ,ఆర్టీసీ బస్టాండ్ల నిర్మాణం, నవీకరణ,ఆయా రూట్లలో నడపాల్సిన బస్సుల సంఖ్య,ఆర్టీసీ సంబంధిత విషయాలపై అన్ని మండలాల ముఖ్య నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఆర్టీసీ రవాణా శాఖ మంత్రి ప్రభాకర్‌కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గవ్యాప్తంగా ఎన్ని ఆర్టీసీ బస్సులు కావాలి,ఏ ఏ రూట్లలో ఎక్కువగా నడపాలి,ఆ రూట్లలో ఏ ఏ సమయాలలో నడపాలి.. నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల కేంద్రాలలో ఆర్టీసీ బస్టాండ్ల నిర్మాణం,నవీకరణ విషయాలపై కూలంకుశంగా మండల నాయకులతో చర్చించిన తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తాడూరి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, నాంపల్లి మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌సీసీలో ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ఇంటర్ పస్టియర్ విద్యార్థులకు ఫిజికల్ పరీక్షలు నిర్వహించి ఎన్‌సీసీలో ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా 31వ బెటాలియన్ నల్లగొండ జిల్లా కమాండింగ్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి మాట్లాడారు.యువతలో నిస్వార్థ సేవ చేయాలనే ఆశయాలతో పాటు వ్యక్తిత్వం, ధైర్యం, సహృదయత, క్రమశిక్షణ, నాయకత్వం, లౌకిక దృక్పథం, సాహసం, క్రీడాస్ఫూర్తి వంటి లక్షణాలను పెంపొందించడం ద్వారా వారిని ఉపయోగకరమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఎన్‌సీసీ దోహదపడుతుందన్నారు.ఆర్మీలోనూ,నేవీలోనూ, వివిధ రంగాల ప్రభుత్వ ఉద్యోగాలలో ఇది ఒక రిజర్వేషన్‌లాగా ఉపయోగపడు తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ రాకేంద కుమార్, ఎన్‌సీసీ కేర్ టేకర్ ఆఫీసర్ జిల్లా నర్సింహ,ఏఎన్‌ఓ విక్రంబాబు, 31వ బెటాలియన్ స్టాఫ్ జగన్నాథం, హర్మీత్‌సింగ్, అధ్యాపకులు ధనమ్మ, డాక్టర అన్సారి, వెంకన్న, శివకోటి, వేణుగోపాల్, కె.వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-పెద్దవూర

ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మహమ్మద్ ఉమాదేవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజావాణిలో స్వీకరించిన ఆయా ఫిర్యాదులకు, ఆర్జీలకు సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజ పావని, సూపరింటెండెంట్ హఫీజ్ ఖాన్, ఎంపీఓ విజయకుమార్, ఏఓ సందీప్, ట్రాన్స్ కో ఏఈ, దాసు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ దీక్షిత్, సాగర్ మున్సిపల్ అధికారీ అర్చన, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు వెంకాయమ్మ, గౌసియా బేగం,ఏపీ ఓ లలిత, వ్యవసాయ విస్తరణ అధికారీ తనూజ, రాము, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్



మతంపల్లిలోని వివేకావర్ధిని హైస్కూల్‌లో 1980 పదో తరగతి బ్యాచ్ స్నేహితుల సౌజన్యంతో కీ.శే.దేవరపల్లి వీరారెడ్డి, బండారు శాంతాకుమారి, తీగల రాంరెడ్డి-నవనీతమ్మ జ్ఞాపకార్థంగా స్టేనిస్ లాస్ రెడ్డి దాతృత్వంతో సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ప్రభుత్వఉన్నత పాఠశాలలోని గ్రంథాలయానికి, విద్యార్థులకు క్రీడా సామగ్రి, టేబుళ్లు, చైర్స్, బుక్స్, ఫ్యాన్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నె శివకుమార్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు బానాల జయరాజ్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో చర్చలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో నేడు ఉదయం10గం నుండి 11గం వరకు దృశ్య శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్)ద్వారా చిరుధాన్యాలు,మొక్కజొన్న యొక్క యాజమాన్య పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు రైతులతో చర్చిస్తారు. పురుగు మందుల అవశేషాలను ఎలా నియంత్రించుకోవాలి అనే అంశంపై కూడా శాస్త్రవేత్తలు మాట్లాడుతారు.అనంతరం వ్యవసాయ శాఖ,పోలీస్ శాఖల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన-ఆవశ్యకత గురించి రైతులందరికీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుంది.కాబట్టి ఈ కార్యక్రమంలో చిట్యాల మండలంలోని రైతులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు అందరూ కూడా పాల్గొనవలసిందిగా మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు.

'రోడ్లకు అడ్డంగా గణేష్ మండపాలు లేకుండా చూడాలి'

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వచ్చే వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా మెయిన్ రోడ్లు సిసి రోడ్లకు అడ్డంగా మండపాలు ఏర్పాటు చేసి రహదారులను మూసివేస్తూ అంబులెన్స్ , అత్యవసర పరిస్థితి లో ప్రజల వాహనాల రాకపోకలను అడ్డుకుంటున్నారని, రోడ్డుకు అడ్డంగా గణేష్ మండపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డా,టీజీ లింగం సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసేందుకు.సిసి రోడ్లు ధ్వంసం చేయకుండా ఓపెన్ ప్లాట్ %ఉ% ఖాళీ ప్రదేశాలలో నిర్వహించుకోవాలని యువతకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు డా,టీజీ లింగం, బొడిగే అంజయ్య, ఆదిలక్ష్మి, రాజశేఖర్, రాజ్యలక్ష్మి ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మర్రిగూడ

మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మూడు దరఖాస్తులను స్వీకరించినట్టు ఎంపీడీవో మున్నయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. వచ్చిన దరఖాస్తులలో పంచాయతీ శాఖకు సంబంధించినది ఒకటి,ప్రభుత్వ హాస్పిటల్‌కు సంబంధించినది ఒకటి,మరొకటి విద్యాశాఖకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సయ్యద్ యాకుబ్,డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

యువశక్తి ప్రపంచానికి ప్రగతిదాయిని



- డా. బెల్లి యాదయ్య

నవతెలంగాణ-నకిరేకల్

యువశక్తి ప్రపంచానికి ప్రగతి దాయిని అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కళాశాల రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో నలభై మూడు శాతం యువశక్తి ఉన్నారని, గొప్ప పోరాట వారసత్వం ప్రగతి కాముకత వర్ధిల్లాల్సిన యువతలో ఇప్పుడు చదువులను కెరీర్ ను నిర్లక్ష్యం చేయడం, మాదక ద్రవ్యాలు బారిన పడటం, పుస్తక పఠనం కొరవడటం చూస్తే ఆందోళన కలుగుతుందన్నారు. యువత మేల్కొని ఐక్యరాజ్యసమితి ప్రకటిస్తున్నట్లు' క్లిక్ టు ప్రోగ్రెస్' నినాదాన్ని అమలులో పెట్టి డిజిటల్ వ్యవస్థ ద్వారా దేశానికి రాష్ట్రానికి సుస్థిరాభివృద్ధిని సాధించి పెట్టడం దిశగా యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు మధుసూదన్, అధ్యాపకులు నాగు, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, హరిత, శ్రీనివాస చారి, శంకర్, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీశ్, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సయ్యద్, సుదర్శన్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



మంత్రి పొన్నంను కలిసిన గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘం ప్రతినిధులు సోమవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నల్లగొండ జిల్లా గౌడ సంక్షేమం కోసం పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు నకిరేకంటి కాశయ్యగౌడ్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, గండిచెరువు వెంకన్నగౌడ్, పి సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



దళిత బంధు నిధులు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గత ప్రభుత్వ హయాంలో మంజూరైన దళిత బంధు లబ్దిదారులకు వెంటనే నిధులను ఇవ్వాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. సోమవారం దళిత బందు బాధితులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకంలో వేలాదిమంది లబ్దిదారులకు పథకం మంజూరైన వెంటనే, ఎలక్షన్ కోడ్ రావడం వల్ల నిధుల మంజూరు ఆగిపోయిందని తెలిపారు. దళిత కుటుంబాల నోటికాడి ముద్దను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి అందించవలసిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. దీనికి తిలోదకాలను ఇవ్వవద్దని, వెంటనే నిధులను కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో బాధితుల తరఫున పోరాట చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు కందుల లక్ష్మయ్య, వందలాదిమంది దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షునిగా రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-చండూరు

మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా రావీరాల రాజేంద్రప్రసాద్ నేత నియామకపత్రనీ తెలంగాణ ప్రదేశ్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నా నియామకానికి కృషి చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ గారికి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీనిధికి ఇంపాక్ట్ సర్టిఫికెట్

నవతెలంగాణ-చండూరు



ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇటీవల నల్లగొండలో వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులలో నీలగిరి 171 బ్యాచ్ ఆఫ్ లైన్ తరగతులు శని,ఆదివారాలలో నూనె సుదర్శన్ ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగాయి.నల్లగొండ డిఎస్పి శివరాం, టీజీఆర్టీసీ ఆర్ ఎం సరస్వతి హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను బహుకరించారు. సర్టిఫికెట్ అందుకున్న వారిలో చండూరు గీతా విద్యాలయానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని పోలోజు.శ్రీనిధి అత్యంత పిన్న వయస్కురాలిగా నిలిచారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చెన్నయ్య గౌడ్, సరిత, అంజిరెడ్డి, సాయి పాల్గొన్నారు.

గంజాయిని నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు

నవతెలంగాణ-చిట్యాల



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాన్నామని చిట్యాల ఎస్ఐ ఎన్.ధర్మ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దీని గురించి ఎవరి వద్దనైనా ఎలాంటి సమాచారం ఉన్న తమకు తెలియజే పరచాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చండూరు




ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ ,రంగారెడ్డి లాజిస్టిక్ అధికారి సి రవీందర్ అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలో నల్గొండ డిపో ఆ ధ్వర్యంలో నూతన కార్గో సెంటర్‌ను స్థా నికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రజలకు సు లభంగా దేశంలో ఎక్కడైనా పార్సల్ చేసు కోవడానికి పార్సల్ పొందుటకు అనుగుణంగా అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాం కుమార్, రీజనల్ సేల్స్ హరిలాల్, దేవరకొండ డిపో అధికారి యాదయ్య, కార్గో నిర్వాహకుడు సంగిటప్పు ఓంకార్, భీమనపల్లి శ్రీనివాసులు, తాడిశెట్టి రాకేష్ రవీందర్ రెడ్డి, సతీష్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్ల మూసివేత

- ఎగువ నుండి తగ్గిన వరద ప్రవాహం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం తగ్గడంతో సోమవారం నాగార్జునసాగర్ డ్యామ్ క్రస్ట్‌గేట్లను అధికారులు మూసివేశారు.సోమవారం ఉదయం 18 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల మధ్యాహ్నానికి వరద తగ్గుముఖం పట్టడంతో క్రమేపీ గేట్లను తగ్గించుకుంటు పూర్తిగా మూసివేయడం జరిగింది.సాగర్ జలాశయం క్రస్ట్ గేట్ల ద్వారా 8రోజుల పాటు నీటివిడుదలను అధికారులు కొనసాగించారు. శ్రీశైలం జలాశయం నుండి 47,035 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయానికి కొనసాగుతుంది.దీనితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం



588.80 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 308.4658 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,841 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 6253 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8545 క్యూసెక్కుల నీటిని,ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 47,035 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పర్యాటకుల నిరాశ

డ్యామ్ అందాలను వీక్షించేందుకు నాగార్జునసాగర్ వచ్చిన పర్యాటకులకు నిరాశే మిగిలింది.ఉదయం 18 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదలను వివిధ సామాజిక మద్యమాలలో చూసి సాగర్ వచ్చిన పర్యాటకులకు గేట్ల మూసివేతతో నిరాశే ఎదురైంది.దీనితో ఏమి చేయలేక వెనుదిరిగి వెళ్లిపోయారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నిడమనూరు

ఇటీవల వరుస వర్షాలతో గ్రామాలన్నీ చిత్తడిగా మారాయని దీంతో దోమలు విజృంభించి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్‌లు ప్రజలను కోరారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. వరుస వర్షాలతో గ్రామాలలో వీధులు మురుగు కాలువలు చిత్తడిగా మారి విష జ్వరాలు విజృంభిస్తున్నాయన్నారు. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ఎక్కువై చిన్న పెద్ద తేడా లేకుండా ఆస్పత్రుల పాలవుతున్నారని తెలిపారు. గ్రామాలలో



పారిశుధ్య నిర్వాహణకు నిధులు లేవని గ్రామ ప్రత్యేక అధికారులు చేతులెత్తేస్తున్నారని తెలిపారు.ప్రతి గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా వహించాలని ప్రజలను చైతన్యం చేస్తూ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి ,పార్టీ మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య మలికంటి చంద్రశేఖర్ పాలోజు సుదర్శన్ కుంచెం శేఖర్ తోటపల్లి బాల నారాయణ మెరుగు రాములు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ వెంటనే ఆమోదించాలి

నవతెలంగాణ-మర్రిగూడ



డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ వెంటనే ఆమోదించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం మండల కేం ద్రంలోని పార్టీ కార్యాలయంలో దామెర లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సా గునీరు అందించాలని సాగునీరు అందించే వరకు ఆధ్వర్యంలో పోరాటాలు, ఆందోళనలు కొనసాగిస్తామని అన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వండిండిఎత్తిపోతల డీపీఆర్ ఆమో దించకపోవడం, అదేవిధంగా సుమారు 27 కిలోమీటర్ల కాలువను తవ్వి పనులను సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మైన తక్షణమే డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ఆమోదింపజేసి, అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, కాగు లింగయ్య, కాగు ఎల్లయ్య, బొల్లంపల్లి యాదయ్య, తదితరులు, పాల్గొన్నారు.

పోరాట ఫలితమే ఇండ్ల స్థలాలు

నవతెలంగాణ-దేవరకొండ



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితమే జాలుతండ గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు . సోమవారం దేవరకొండ మండలం కట్ట కొమ్ము తండ గ్రామపంచాయతీ పరిధిలోని జాల్ తండా గుడిసె నివాసుల సమావేశంలో మాట్లాడారు. వివిధ గ్రామాల నుండి బతుకుతెరువు కొరకు 2000 సంవత్సరంలో కులవృత్తి రాయి కొట్టుకొని జీవనం గడుపుతున్న వారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల ఫలితంగా 123 సర్వే నెంబర్లు అప్పటి ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ ముఖ్యమంత్రి 40 మందికి పట్టాలిచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని వారు తెలిపారు. 40 మందికి గుడిసెలు వేసుకొని నివసముంటున్న వారికి పెండింగ్‌లో ఉన్నాయని వారికి వెంటనే గుడిసెవాసులకు 58, 59 జీవో ప్రకారం ఇంటి స్థలం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోగుల శీను, సంపంగి గోపి ,సంపంగి నరసింహ, పాలపు శివ, నాగరాజు, రేణుక పాల్గొన్నారు.

నవ సమాజంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం

- ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నవ సమాజంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులు పేడదోవ పట్టి మాదకద్రవ్యాలకు బానిస కావద్దని బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోదని ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి సంతోష్ సూచించారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకై సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గడియారం చౌరస్తా వద్ద మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లు బి. చాణక్య ఎ. కిషన్ రాకేష్, ఇన్స్పెక్టర్లు రాకేష్, బి ప్రసాద్, మిర్యాలగూడ, హాలియా, దేవరకొండ, నాంపల్లి, చండూరు, నకిరేకల్ ప్రధాన కేంద్రాలలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

మహిళలకు డ్రైవర్ శిక్షణాకేంద్రాన్ని ప్రారంభించిన బండ్రు శోభారాణి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాదులో ఆదివారం డీఎంఎస్ వికే ప్రాంగణంలో మహిళల కోసం విద్యుత్, ఆటో డ్రైవింగ్ శిక్షణా శిబిరాన్ని రాష్ట్ర మహిళా అభివృద్ధి సహకార సంస్థ చైర్మెన్ బండ్రు శోభారాణి హాజరై ప్రారంభించారు. సమావేశాన్ని ఉద్దేశించామని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతివెస్లీ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నకిరేకల్ పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశాం

- రాచకొండ శ్రీనివాస్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణాన్ని 130 కోట్లతో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేశామని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు సోమవారం నకిరేకల్ మున్సిపాలిటీలో తనపై పెట్టిన అవిశ్వాసాన్ని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసి వారితో సంతకాలు చేయించి అవిశ్వాసాన్ని నెగ్గిం చుకున్నారన్నారు. 2014లో అప్పటి సర్పంచిని ఇబ్బంది పెట్టి వారిపై అవిశ్వాసం పెట్టిన విషయాన్ని ప్రజలు నేటికీ మర్చిపోలేదన్నారు. నాడు మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు



సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రివర్యులు జి. జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో నకిరేకల్ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు సామ శ్రీనివాసరెడ్డి, రాచకొండ వెంకన్న గౌడ్, చెవుగొని శంకర్, గుర్రం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమాల చుక్కాని యూటీఎఫ్

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ ఉపాధ్యాయ ఉద్యమాల చుక్కానిగా యూటీఎఫ్ వెలుగొం దుతోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. యూటీఎఫ్ స్వర్ణోత్సవం సందర్భంగాజిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవన్లో సోమవారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు.ఉపాధ్యాయ ఉద్యమం.. ప్రాంతాలు, కేడర్లు, యాజమాన్యాల వారీగా మాత్రమే పరిమితమై ఉన్న సమయంలో యూటీఎఫ్ ఆవిర్భవించిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ వికాసానికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి, హక్కుల సాధనకు అలుపెరుగని పోరాటాలు నిర్వహించిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి. అరుణ, జిల్లా కార్యదర్శులు, వివిధ మండలాల బాధ్యులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

నవతెలంగాణ-రామన్నపేట

ఆపద సమయాల్లో ప్రయివేట్ దవాఖానలో మెరుగైన చికిత్స తీసుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు జీనుకల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లబ్దిదారులకు ఎమ్మెల్యే వీరేశం చొరవతో మంజూరైన రెండు లక్షలా 74 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన పేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే కొంతమేర భరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదాసు పృథ్విరాజ్, జెల్ల వెంకటేష్, రామిని రమేష్, ఎండి నాసర్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, సాల్వేరు లింగం, మోటే రమేష్, అజార్, మజీద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-దేవరకొండ



మాధక ద్రవ్యాల నిర్మూలనపై సోమవారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. పట్టణంలోని ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక మీనాక్షి చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి మాదకద్రవ్యాల దుష్పరిణామాల నుండి యువత ఎలా కాపాడుకోవాలనే అంశంపై ప్రొబిషన్ ఎక్సైజ్ సీఐ ఎస్. శ్రీనివాస్ అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మాదక ద్రవ్యరాహిత రాష్ట్రంగా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ఆశయాల అనుగుణంగా సీఐ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించాడు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఏ. నరసింహ, బి. నర్సింగరావు, ఆయా కళాశాల ప్రిన్సిపాల్ లు రమావత్ రవి, మల్లయ్య ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నకిరేకల్ :మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన యాతాకుల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జిల్లా కవిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఎకరాకు రూ.50 లక్షలు చెల్లించాలని వినతి

నవతెలంగాణ-వలిగొండ

మండల పరిధిలోని వలిగొండ ఆవాస గ్రామమైన మల్లెపల్లి గ్రామస్తులు గ్రామం గుండా వెళ్లే రోడ్డులో తమ పంటపొలాలు కోల్పోవాల్సి వస్తున్నందున ఎకరాకు రూ.50 లక్షలు చెల్లించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ హనుమంతు కె జెండగేకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము ఇన్నేండ్లుగా వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకుని జీవించామన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా పంట పొలాలు కోల్పోవాల్సి వస్తున్నందున తమకు అధికమొత్తంలో నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్ల రాములు అయ్యన్న, సింగారపు వెంకటేశం, కొమురెల్లి శ్రీనివాస్, నర్సింహ, పాల్గొన్నారు.

మత్తుకు యువత బానిసలు కావొద్దు

- ఎస్సై భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై భాస్కర్‌రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని జలాలపురం రామానందతీర్థ గ్రామీణ యూనివర్సిటీ ఏర్పాటుచేసిన సభలో ఎస్సై భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యువతతో అవెర్‌నెస్ సదస్సు నిర్వహించి మాట్లాడారు. గంజాయి మత్తుపానీయాలు మూ ధనమ్మకాల నిర్మూలనలో విద్యార్థులు యువకుల పాత్ర పై సదస్సు నిర్వహించారు సమాజంలో యువత మాదకద్రవ్యాలకు వ్యసనపరులుగా మారుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సైబర్ క్రైముల పట్ల జాగ్రత్తగా ఉండాలని అపరిచిత వ్యక్తులు ఫోను చేసి ఓటీపీ చెప్పమంటే చెప్పవద్దని గంజాయి అ మ్మినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌లో తెలియపరచాలని సూచించారు గ్రామాలలోని గంజాయి సేవించిన అమ్మిన డైల్ 100కు ఫోన్ చేయాలని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రామానందతీర్థ డైరెక్టర్ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చక్కని మార్గం ఎంచుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ పండగ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో బంజారా విద్యార్థులు తీజ్ పండుగను. సోమవారం జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి మాట్లాడుతూ తీజ్ లాంటి ఉత్సవాలు సంస్కృతి సాంప్రదాయాలకు, పర్యావరణహిత జీవనానికి ప్రతీకలని అన్నారు. శ్రావణ మాసంలో 9 రోజులు జరుపుకునే ఉత్సవాల్లో యువతులు తమ సాంప్రదాయక పద్ధతుల్లో కుటుంబాలు, ఆవాసాలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తారు. గోధుమ గడ్డి మొలకలు అందుకు ప్రతీకగా భావించి చివరి రోజు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ భిన్నత్వాలకు ఆలవాలమైన భారత దేశంలో ప్రతి ఒక్కరూ వారి పద్ధతుల్లో సర్వ మానవాళి శ్రేయస్సు, పర్యావరణహిత జీవితానికి సాంప్రదాయకంగా బద్ధులమై ఉన్నామనే ప్రతిన తీజ్ అని కొనియాడారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంప్రదాయక ఆరాధన కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంప్రదాయక నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో డా మారం వెంకటరమణారెడ్డి, డా రామావత్ మురళి. విద్యార్థులు రవీందర్, సురేష్, శ్రీధర్, అజేష్, శ్రేయ, మేఘమాల, రమాదేవి, అనసూయ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట రిజర్వాయర్ నింపేందుకు పాలకులు ప్రత్యేకశ్రద్ధ చూపాలి

నవతెలంగాణ-గుండాల



దేవాదుల ఎత్తిపోతలు వెంటనే ప్రారంభించి గోదావరి నదీజలాలతో నవాబుపేట రిజర్వాయర్ నింపి గుండాల మండలానికి సాగునీరు అందించాలని మాజీ జెడ్పీటీసీ గడ్డమీది పాండరి డిమాండ్ చేశారు. సోమవారం గుండాల రైతు వేదికహాలులో ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం మద్దెపురం రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఇరువై గ్రామాల్లో 83 చెరువులు ద్వారా 32 వేల ఎకరాల సాగు విస్తీర్ణం కలిగిన ఈ ప్రాంతాన్ని పాలకులు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి,ఆలేరు ఎమ్మెల్యే, నవాబుపేట రిజర్వాయర్ ఇంజనీరింగ్ అధికారులతో వెంటనే ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. పిల్ల కాలువల తూములకు షట్టర్లు బిగించి,కాలువల పర్యవేక్షణకు ప్రత్యేకంగా అధికార యంత్రాంగాన్ని నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మండడి రామకృష్ణారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజు, చేనేత సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట నర్సు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిశ్చంద్ర, సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మాజీ ఎంపీటీసీ బడక మల్లయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల యాదిరెడ్డి, బీఎస్పీ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం శ్రీకాంత్, పీఏసీయస్ డైరెక్టర్ జంపాల కొమురయ్య, మత్స్య కార్మిక సంఘం నాయకులు పోతరబోయిన సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ పోతరబోయిన అంజయ్య, పడకంటి సత్యనారాయణ, బద్దుల శ్రీనివాస్,జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సమస్యలను విన్నవించిన పంచాయతీకార్యదర్శులు

- ఈ నెలలో 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల
- ప్రజావాణి సమస్యల పరిష్కారాకి అందరూ సహకరించాలి
- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-పెద్దవూర



నవతెలంగాణలో ఆదివారం పడకేడిన ప్రత్యేక అధికారుల పాలనకథ నానికి ఎంపీడీఓ స్పందించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో తమ సమస్యలను ఎంపీడీఓ ఉమాదేవికి కార్యదర్శులు విన్నవించుకున్నారు. అప్పులు తెచ్చి గ్రామ పంచాయతీలో సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎంపీడీ ఓ మాట్లాడుతూ ఈ నెలలో 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అవుతాయని కార్యదర్శులు ఆందోళన చెందవద్దనీ అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ఆయా ఫిర్యాదులకు, అర్జీలకు సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. సమర్థవంతంగా పారిశుధ్య నిర్వహణతో ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, గ్రీనరీ పెంచడం ద్వారా కాలుష్యం తగ్గి పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందని, ఈ లక్ష్యాలతో ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. మండలం ప్రతి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం తాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురుగు కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన వంటి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజ పావని, సూపరింటెండెంట్ హఫీజ్ ఖాన్, ఏంపీఓ విజయ కుమార్, ఏఓ సందీప్, ట్రాన్స్ కో ఏఈ, దాసు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ దీక్షిత్, సాగర్ మున్సిపల్ అధికారి అర్చన, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు వెంకాయమ్మ, గౌసియా బేగం, ఏపీ ఓ లలిత, వ్యవసాయవిస్తరణ అధికారి తనూజ, రాము, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కార్పొరేషన్ ద్వారా ఆర్థికసాయం అందించాలి

నవతెలంగాణల-భువనగిరి

ఆర్థికంగా వెనకబడ్డ ముదిరాజ్‌లకు కార్పొరేషన్ ద్వారా ఆర్థికసాయం అందించాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ పెంట నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక శ్రీరామ్‌నగర్‌కాలనీలో ముదిరాజు సంఘం అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన నూతన ముదిరాజ్ సంఘం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పెంట నర్సింహ మాట్లాడుతూ ముదిరాజ్ బంధువులు ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఇట్టబోయిన గోపాల్,గొర్రెంకల శివశంకర్ మాట్లాడుతూ ముదిరాజ్ యువత సాంకేతికంగా విద్యలో అభివృద్ధి చెంది ఆర్థికపరిపుష్టి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల బాలరాజు, ఎనబోయిన జహంగీర్, చింతల శ్రీశైలం, ఉడుత భాస్కర్, పెంటపోయిన సత్యనారాయణ,పిట్టల కనకయ్య, ఉడుత వెంకటేష్, పెంటపోయిన ధనంజయ్, డొప్ప రమేష్, చింతల రాము, ఉడుత ప్రసాద్, డొప్ప ఉపేందర్,జోగుతేజ, పిట్టల బాల నరసింహ, సాదు విజయ్, పిట్టల బలరాజ్, సాయి, పెంటపోయిన శివ,ఉడుత నర్సింహ,పెంటపోయిన శేఖర్, డొప్ప నర్సింహ పాల్గొన్నారు.

ఒకరోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించడం అభినందనీయం

- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

విద్య, వైద్య ఆరోగ్యం లో భాగంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ ఆసుపత్రిని, అలాగే ఒక ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దే క్రమంలో జిల్లా అధికారుల సంఘంతో పాటు, టీజీవోలు, టీఎన్జీవోల అసోసియేషన్ అన్ని సంఘాలు ముందుకు వచ్చి ఒకరోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించడం పట్ల జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అభినందించారు. సోమవారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో భాగంగా ఆయన ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఒకరోజు వేతనాన్ని ఇచ్చేందుకు సమ్మతించిన అధికారులందరూ తక్షణమే వారి సమ్మతిని రాతపూర్వకంగా జిల్లా కోశాధికారికి తెలియజేయాలని కోరారు. అందరి సహకారంతో అనుకున్న విధంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఒక ప్రభుత్వ పాఠశాలను, ఆస్పత్రిని కార్పొరేట్ ఆసుపత్రులుగా , తీర్చిదిద్దుతామని, వీటి ద్వారా అన్ని సౌకర్యాలను కలగజేస్తామని, ముఖ్యంగా విద్యార్థులకు యూనిఫామ్స్ ,షఉ, టై, బ్యాగులు, క్రీడా సామాగ్రి , భోజనంతో సహా ఏర్పాటు చేస్తామని, అవసరమైతే బస్సులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేటర్ ఆస్పత్రుల మాదిరి గానే ఐసీయూ తో పాటు, ఇతర సౌకర్యాలను కలగజేస్తామని ఆయన తెలిపారు. మంచి ఉద్దేశంతో చేపట్టే కార్యక్రమానికి ముందుకు వచ్చి అండగా నిలబడిన అన్ని ప్రభుత్వ సంఘాలను ఆయన అభినందించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

16 నుండి మరోసారి ఫీవర్ సర్వే

- సెప్టెంబర్ 1 నుండి జిల్లాలోని ఉద్యోగులందరికి అటెండెన్స్ ఆప్
- ఉదయం 8 గంటలలోపు జాతీయ పతాకావిష్కరణ
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో ఈ నెల 16 నుండి వారం రోజుల పాటు మరో సారి ఫీవర్ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారులు సమ్మిళిత సమావేశంలో ఆయన పై ఆదేశాలు జారీ చేశారు.ఆశ అంగన్వాడీ లు ఇల్లిల్లు తిరిగి జ్వర సర్వే లో వివరాలు సేకరించాలన్నారు.ఈ విషయమై మంగళవారం విసి ఏర్పాటు చేయాలన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వహించాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉదయం 8 గంటల లోపు జాతీయ పతాకవిష్కరణ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని, పథకావిష్కరణ సందర్భంగా తప్పనిసరిగా పతాక నిబంధనలను పాటించాలని ఆదేశించారు. వన మహోత్సవం కింద పంపిణీ చేసిన అన్ని మొక్కలు నాటాలని, గ్రామపంచాయతీలలో ఇచ్చిన లక్ష్యాన్ని, నాటిన మొక్కలను మంగళవారం తనిఖీ చేయడం జరుగుతుందని, మున్సిపల్ స్థాయిలో శుక్రవారం ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని అందువల్ల అన్నిచోట్ల మొక్కల వివరాలతో రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో ఆయా శాఖలకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఆడిట్ ను పకడ్బందీగా నిర్వహిస్తామని, మొక్కలు లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వనమహోత్సవం మొక్కలతో పాటు, పరిశుభ్రత, వీధి దీపాలపై సైతం ఆడిట్ నిర్వహిస్తామన్నారు.ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఈ నెలాఖరు నాటికి శాఖల ద్వారా ఇప్పటివరకు పరిష్కరించిన ఫిర్యాదులను తనిఖీ నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 1 నుండి జిల్లా మొదలుకొని గ్రామపంచాయతీ వరకు ఉద్యోగులకు అటెండెన్స్ యాప్ ను నిర్వహించనున్నామని , ఉద్యోగులందరూ తప్పనిసరిగా సమయానుకూలంగా పనిచేయాలని కోరారు. ఆయా శాఖల వారీగా నిర్వహించే కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయాలని, వసతి గృహాలలో సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, డిఆర్డిఏ పిడి. శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఆరోగ్య మిత్రలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వినతి

నవతెలంగాణ-మర్రిగూడ

గత 16 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ విభాగంలో ఆరోగ్య మిత్రాలుగా విధులు నిర్వహిస్తున్న తమను%అ% ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య హాస్పిటల్ సూపర్డెంట్ శంకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారము తమకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.తమ సమస్యలను పరిష్కరించని యెడల ఈనెల 20 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగస్తులు అందరు విధులను బహిష్కరించి సమ్మె చేయాలని నిర్ణయించడం జరిగిందని ఆయన తెలియజేశారు.పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా ఆరోగ్య మిత్రల జీతాలను పెంచి ప్రభుత్వం తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని ఆయన తెలిపారు.

సోషల్ మీడియాను జ్ఞానం కోసమే ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-మర్రిగూడ

సోషల్ మీడియాకు బానిసలు కాకుండా విద్యార్థులు కేవలం విద్యపరమైన జ్ఞానం కోసమే సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని ఎస్సై కే. రంగారెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని కుదాబాక్షపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో దాదాపు 170 మంది విద్యార్థులకు టైలు, బెలు, క్రీడా వస్తువుల పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సోషల్ మీడియాకు,మాదకద్రవ్యాలకు బానిసలై తన బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని సాధించాలనానరు.అనంతరం దాత మాతంగి నవీన్‌ను ఆయన అభినందించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ2025 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి 5,116, ద్వితీయ బహుమతి విద్యార్థికి 3,116,నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కె.హరిప్రసాద్, ఎస్ వెంకటేష్,సేవక్ నెట్ సేవా నిర్వాకులు. ఎన్. గణేష్,ఆర్. గణేష్,ఎస్. వినయ్,కె. నర్సింహ,ఎస్. శ్రవణ్,ఎం. సాయి.ఎస్.సాయి,వి. తిరుమలేష్, ఎం.కుమార్, ఎం. ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సాహితీ మేఖల సాహిత్య ప్రస్థానం

ఐ. చిదానందం

నవతెలంగాణ-చండూరు

నిజాం పాలన కాలంలో నాటి ప్రభుత్వం సాహిత్య కార్యక్రమంలకు అనుమతి లేదు. అయినా ఆనాటి సాహితీ సంస్కర్తలు ప్రజా చైతన్యం కోసం సాహితీ సంస్థలు గ్రంథాలయాలకు స్థాపించారు. వీటి ప్రభావం వల్లనేమో ప్రజలు ఉద్యమ స్ఫూర్తి పొందినారు. అలాంటి సంస్థలను చూస్తే పూర్వ నల్గొండ జిల్లాలో ప్రత్యేకించి చెప్పుకోవాల్సిన సంస్థ సాహితీ మేఖల (1934).

దీనిని అంబటిపూడి వెంకటరత్నం చండూరు మండల కేంద్రంలో స్థాపించారు. ఇది ఆంధ్ర సారస్వత పరిషత్ కంటే ముందుగానే సాహితీ మేఖల ఏర్పడింది. నా తెలంగాణ కోటి రతనాల వీణ, ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానలనమెంతో అంటూ సాగిన దాశరథి కృష్ణమాచార్యులు తొలి రచన అగ్నిధార ఖండ కావ్యాన్ని 1959 లో సాహితీ మేఖల సంస్థ ప్రచురించినది.

నేపథ్యం

1857లో నానాసాహెబ్ కూతురైన మైనా ను ఆంగ్ల ప్రభుత్వం సజీవంగా కాల్చి వేసినది. ఈ గాథను ఇతివృత్తంగా చేసుకొని అంబటిపూడి వెంకటరత్నం మైనా అనే కావ్యాన్ని రచించారు. దీనిని ఒక సాహితీసభలో అంబటిపూడి వెంకటరత్నం చదివినప్పుడు అది విని సిరిప్రగడ వెంకట లక్ష్మీ నారాయణరావు వంటి ప్రముఖులు మెచ్చుకుంటూ నేడు ఎంతో మంది కవులు ఉన్న సరైన ప్రోత్సాహం ఇచ్చే వారు లేక వెనుకబడ్డారు అనే భావనను వేలుబుచ్చారు. ఆ క్రమంలోనే సాహితీ మేఖల పురుడుపోసుకుంది.

అంబడిపూడి వెంకట రత్నం-సాహితీ ప్రస్తావన

నిజానికి అంబడిపూడి వెంకట రత్నం గారు తెలంగాణ ప్రాంతం వారు కాదు. వీరు 15- 7 - 1980 న ప్రకాశం జిల్లా లో ఏదుబాద్ లో జన్మించారు.వీరు వేలూరి శివరామశాస్త్రి దగ్గర సంస్కృత వ్యాకరణం నేర్చుకున్నారు. గుంటూరు ఏసీ కాలేజ్ లో బి.ఏ డిగ్రీ పొందారు. ఈ క్రమంలో చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ తన 63వ ఏట నల్గొండ జిల్లాలోని ఓరియంటల్ కాలేజీ ప్రిన్సిపాల్ గా చేరారు. ఆ క్రమంలోనే సాహితీ సేవకు అనువుగా చండూరు ను భావించి అక్కడ సాహితీ మేఖల ను స్థాపించారు. ఈ సంస్థకు అంబడిపూడి వారు అధ్యక్షులుగా ఉండగా సిరిప్రగడ రామారావు చేయూత అందించారు.అలాగే పులిజాల హనుమంతరావు, ధవళ శ్రీనివాసరావులు ఈ సంస్థకు వ్యవహార కర్తలుగా ఉండేవారు. మద్దోజు సత్యనారాయణ చారి ఆయనకు స్థానికంగా వెన్నుదన్నుగా నిలిచారు.అర్విరాల సుబ్బరామయ్య శర్మ ఇంట్లో ఉండి పేదల కోసం దరిద్ర నారాయణ సమితిని ఏర్పరిచి కులమతాలకతీతంగా అన్నదానం, వస్త్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే రావి నారాయణ రెడ్డి సహకారంతో హరిజన పాఠశాలను కూడా స్థాపించారు.

అంబడిపూడి గారు స్వయంగా కవి, పండితులు. వీరు ప్రణయ వాహిని (1943), మైనా దేవి (1944) వత్సలుడు (1941), ఇంద్ర ధనువు వంటి దాదాపు పది పద్య కావ్యాలు రచించారు.అంతేకాక 6- నాటికలు, 4- వచన రచనలు, 15 వేదాంత తాత్విక రచనలు, ఎన్నో విమర్శ వ్యాసాలు రచించారు. ఇదే కాకుండా ఎన్నో విలువైన వ్యాసాలు కూడా రచించారు.

సాహితీ మేఖల ప్రచురణలను ప్రస్తావించినట్లయితే దాశరథి కృష్ణమాచార్యులు - అగ్నిధార మొదలు అంబటిపూడి వారి స్వీయ రచనలే సుమారు 80 కి పైగా ఉన్నాయి. ఇక సాహితీ మేఖల సభ్యులు రాసిన రచనలను కలిపితే 125 వరకు ఉంటాయి. చండూరు చుట్టుపక్కల ప్రాంతాల వారు ఏ కవిత రాసిన, ఏ రచన చేసిన అది చండూరు సాహితీ మేఖలకు చెందినదే !!!

సాహితీ మేఖల సభలు

1946 లో సాహితీ మేఖల 10 వసంతాల ఉత్సవము ను ఘనంగా 3 రోజుల పాటు జరుపుకొంది. వానమామలై వరదాచార్య, దేవులపల్లి రామానుజా రావు, సురవరం, మాడపాటి, కొప్పువరపు కవులు, సత్యదుర్గేశ్వర కవులు,



కాళోజి, దాశరథి, నారాయణ రెడ్డి, రామరాజు, కాంచనపల్లి వంటి వారు పాల్గొన్నారు.

ప్రశంసలు

అంబడిపూడి గారిని స్తుతిస్తూ ఎందరో కవులు, తమ రచనలలో పద్యాలు, కవిత్వం రాయడం విశేషం. వీటిలో ఖడ్గతిక్కన కావ్యంలో పులిజాల గోపాలరావు ప్రత్యేకమైనదిగా చెప్పవచ్చు.సాహితీ మేఖల రచనల పై రాయపోలు, జాషువా, విశ్వనాథ వంటి మొదలైన పండితులు ప్రశంస వ్యాసాలు, విమర్శ వ్యాసాలు రాసేవారు. గొల్లపూడి ప్రకాశ రావు (సాహిత్య ప్రకాశిక లో), ఆచార్య కురుగంటి సీతారామశాస్త్రి (నవ్యాంధ్ర సాహిత్య వీధుల్లో) దేవులపల్లి రామానుజరావు (సారస్వత నవనీతము, తెలుగు దేశం రచనల లో) ప్రత్యేకంగా ప్రస్తావన చేశారు. ఇంకా ఆంధ్ర యూనివర్సిటీ వారు తమ ఆంగ్ల పత్రికలో సాహితీ మేఖల ప్రశస్తి ని పేర్కొన్నారు.

ప్రత్యేకతలు

సాహితీ మేఖల సంస్థ ద్వారా శాంతి తీరాలు, తెలుగు సిరి అనే కావ్యాలు 1975లో మొదటి ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా వెలువడినాయి.

సాహితీ మేఖల ఉగాది జయ నామ సంవత్సరం సందర్భంగా వారు ఒక ప్రత్యేక సంచికను తీసుకువచ్చారు.

శ్రీ విలంబీ నామ సంవత్సరం ఉగాది సంవత్సర సందర్భం లో భాగంగా ఆచార్య ఎన్.గోపి గారికి సాహితీ మేఖల జీవన సాఫల్య పురస్కారాన్ని అందించారు.

సాహితీ మేఖల సంస్థ సభ్యుల కవితలను ఒక సంకలనంగా కూర్చి పున్న అంజయ్య గారు సాహితీ కుసుమాలు పేరిట ఒక కవితా సంకలనం ని తీసుకొని వచ్చారు.

పులిజాల హనుమంతరావు గారు సాహితీ మేఖల చాలా గ్రంథాలకు అమూల్యమైన పీఠికలు వ్రాశారు.

సాహితీ మేఖల సంస్థ వారు ప్రతి సంవత్సరం సంస్థాపకుల సంస్మరణార్థం ఒక ఉత్తమ రచనను ఎంపిక చేసి దానికి బహుమతి ఇచ్చి ముద్రించేవారు.

పరిశోధన

సాహితీ మేఖల - సాహిత్య సేవ అనే అంశం పై ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ఇడికూడ నిర్మలానందం పరిశోధన చేశారు.

ప్రస్తుతం

ఈ సంస్థ నేటికీ తనవంతుగా సాహితీసేవ చేస్తూనే ఉంది. అధ్యక్షులుగా అంబటిపూడి సుబ్రహ్మణ్య శాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా, పున్న అంజయ్య, ప్రధాన వ్యవహర్తగా మంచుకొండ చిన్న బిక్షమయ్య, వ్యవహర్తలుగా మద్దోజు సుధీర్ బాబు, డాక్టర్ సచ్చిదానంద డాక్టర్ నిర్మలానంద డాక్టర్ చిదానందలు, చండూరు పట్టణానికి చెందిన తాడిశెట్టి, మంచుకొండ, పాంపాటి, తేలుకుంట్ల వంశీయుల, చండూరు పద్మశాలీల, విశ్వబ్రాహ్మణుల, పలువురు విద్యావంతుల ప్రోత్సాహంతో సాహితి సాంప్రదాయానికి పట్టం కడుతూనే ఆధునిక సాహిత్యానికి మార్గదర్శకంగా నిలబడేలా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. తెలుగుపుస్తక ముద్రణను ప్రోత్సహిస్తుంది.

ముగింపులి సాహిత్యం అంటేనే సమాజ హితం కోసం అని అర్థం. అలాంటి భావనను పరిపూర్ణంగా నిర్వహించింది సాహితీ మేఖల. ఈ సంస్థ సాహిత్య సాధన లే కాక, ప్రజా చైతన్యం ను యువ కవుల అన్వేషణలకు, సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేసింది. నల్లగొండ జిల్లా సాహిత్య చరిత్ర నిర్మాణం తెలుసుకోవాలంటే సాహితీ మేఖల ను గురించి తెలుసుకోవాల్సిందే.

అంతవరకూ లేని సాహితీ సంప్రదాయాలకు, ఆధునిక కవితా ధోరణ లకు వంతెన గా నిలిచింది. ఎన్నో సాహిత్య సంస్థల నిర్వహణ లకు కొత్త ప్రతిపాదనలకు స్వరూపాన్ని పునర్నిర్మించింది. ఆయా సంస్థలకు కూడా సాహితీ మేఖల ప్రేరణగా,స్ఫూర్తి గా నిలిచింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.